


## తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 13, డిసెంబర్ 2024 | 16 పేజీలు


# పౌష్టికాహార లోపం.. విద్యార్థులకు.. శాపం

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్12,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వసతి గృహాల్లో ఉండే బీద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో నిధులు కేటాయిస్తూ వసతిగృహాలను నడిపిస్తుంటే కొన్ని హాస్టళ్ల వార్డెన్‌లు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లలో ఇదే తతంగం జరుగుతుంది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైంది. కొన్ని హాస్టళ్లలో అసలు కూరలు లేకుండా పచ్చడితోనే విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారు. పలు హాస్టళ్లో నాసిరకమైన కూరగాయాలు, నాణ్యతలేని పప్పు, చారును వడ్డిస్తూ ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

- -మారని వార్డెన్‌ల తీరు
- -పర్యవేక్షన లోపంతో అధికారులు
- -మెనూ పాటించని హాస్టల్

హాస్టళ్ల వార్డెన్‌లు మెనూ పాటించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సదరు వార్డెన్‌లు హాస్టళ్లకు రాకుండా వంటమనషులతోనే హాస్టల్స్ ను నడిపిస్తున్నారపొ విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకిచ్చే పౌష్టిక ఆహారంలో ప్రధానంగా కోడిగ్రడ్లు వారానికి రెండుసార్లు పెట్టాలనే నిబందన ఉన్నప్పటికీ కోడి గ్రడ్ల ధరలు పెరిగాయనే సాకుతో కోడిగ్రుడ్లను విద్యార్థులకు అందించడంలేదు. హాస్టల్స్ వార్డెన్‌లు రెండు మూడు రోజులకు ఒకసారి హాస్టల్‌కు వచ్చి వెళ్తుంటారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

2 లో..






2 లో..

## రామచంద్రాపూర్‌లో కిరాణం సీజ్

**వార్త ఎఫెక్ట్**

**ప్రజారోగ్యంపై స్పందించిన ఫుడ్ అధికారులు**

**ఫెస్టిసైడ్స్, కిరాణం షాపులు కలిసి ఉంటే కఠిన చర్యలు తప్పవు ఫుడ్**

**ఇన్స్‌పెక్టర్ రోహిత్**

**ములుగు మండల వ్యవసాయాధికారి పరమేశ్వర్**

ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త ములుగు మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలోని ఓ కిరాణం షాపును ఫుడ్ అధికారులు స్పందించి తనిఖీ చేసి సీజ్ చేశారు.



2 లో..

## అంగళ్లలో సౌకర్యాలపై.. అడిషనల్ కలెక్టర్ ఫోకస్

**ములుగు, ప్రభాతవార్త :** వారాంతపు సంతల్లో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్ రావు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అందులో భాగంగానే ఎం. సంపత్ రావు అడిషనల్ కలెక్టర్‌గా, పీడీ డిఆర్డీఏ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా ఉండేందుకు తనదైన స్టైల్‌లో ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే జంగాలపల్లి, మల్లంపల్లి అంగళ్లలో చిరు వ్యాపారులు కూరగాయలు అమ్ముకోవడానికి ఫ్లాట్ ఫాంలు ఏర్పాటు చేశారు. జంగాలపల్లి లో రూ. 15 లక్షలతో షెడ్ల నిర్మాణం

- సంతకు వచ్చే ప్రజలకు సౌకర్యాలు మెరుగు
- జంగాలపల్లి అంగట్లో రూ.15 లక్షలతో షెడ్ల నిర్మాణం
- కాంట్రాక్టర్ ప్రత్యేక శ్రద్ధతో ఫర్ఫెక్ట్‌గా పనులు పూర్తి
- అంగడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి

## కాస్మోటిక్ చార్జీల పెంపును పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



16 లో..

## పౌష్టికాహార లోపం.. విద్యార్థులకు శాపం

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకుందామంటే వార్డెన్‌లు రారని వచ్చినా తాము స్కూళ్లు, కళాశాలకు వెళ్లిన తర్వాత వస్తారని మేము వచ్చేలోపే వారు వెళ్లిపోతారని చెబుతున్నారు. దీంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకావడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల హాస్టల్స్‌కు రక్షణగా ఉండాల్సిన వార్డెన్‌లు రాత్రి వేళలో తమ ఇంటికి వెళిపోతూ వాచ్‌మెన్‌లపై వదిలేసి వెళ్లడంతో బయటవారు రాత్రి వేళల్లో హాస్టళ్లలోకి ప్రవేశించి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థుల రక్షణ కోసం రాత్రి వేళల్లో మహిళా వార్డెన్‌లు, మహిళా అధికారులు ఉండకుండా వారిని గాలికి వదిలేసి పురుషులను వాచ్‌మెన్‌లుగా ఉంచి వెళ్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

-రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లపై వస్తున్న విమర్శలకు రాష్ట్రవిద్యాకమిటీ మహబూబాబాద్ జిల్లాలో మూడురోజుల పాటు హాస్టల్స్‌ను సందర్శించి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్‌లకు ఆదేశాలు జారీచేసినప్పటికీ వారి ఆదేశాలను బేకాతార్ చేస్తూ ఇష్టారీతిలో వ్యవహరిస్తూ తమకు చెప్పేవారు లేరంటూ వార్డెన్‌ల తీరు ఉందని పై సంఘటనలు చూస్తే తెలుస్తుంది. ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు చొరవతీసుకొని హాస్టళ్లను పర్యవేక్షించి విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అంగళ్లలో సౌకర్యాలపై అడిషనల్ కలెక్టర్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

చేపడుతున్నారు. అందులో రూ. 10 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ స్వచ్ఛ భారత్ నిధులు, కాగా రూ. 5 లక్షలు గ్రామ పంచాయతీ నిధులతో నిర్మాణ పనులు చేపడుతున్నారు. అలాగే సంతకు వచ్చే ప్రజలకు మరుగు దొడ్ల నిర్మాణానికి రూ. 3 లక్షలు కేటాయించి అవి కూడా పనులు చేపడుతున్నారు. మల్లంపల్లి మండల కేంద్రంలో కూడా అంగట్లో షెడ్ల నిర్మాణం చేపడుతున్నారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో కూడా అంగడిని రోడ్డుపై నిర్వహిస్తున్నారనే సమాచారంతో గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అంగడిని ప్రభుత్వ స్థలం ఉంటే అక్కడి షెడ్ల నిర్మాణం చేసి, సౌకర్యాలు కలిగించేందుకు ప్రణాళిక రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జంగాలపల్లి గ్రామంలోని అంగడిలో షెడ్ల నిర్మాణం, ప్లాట్ ఫాం పనులను ఇదే గ్రామానికి చెందిన రుద్రోజు జగన్నాథం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టడంతో దాదాపు పూర్తి కావచ్చినాయి. కాగా ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్ కుమార్ పర్యవేక్షణ జరుపుతూ పనులు నాణ్యతా యుతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి

ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామంలోని అంగడిలో షెడ్ల నిర్మాణం జరుగడంతో సంతకు వచ్చే ప్రజలకు, వ్యాపారులు ఎంతో సౌకర్యంగా ఉంది. అలాగే అంగడికి వచ్చే వారికి మౌళిక వసతులు కల్పించి వారికి మెరుగైన సౌకర్యాలను అధికారులు చేస్తున్నారు. అంతే అంతా చేసినప్పటికీ అంగడి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో మునుముందు ఇబ్బందులు ఏర్పడి అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్రహరీ గోడకు కూడా నిధులు కేటాయించి ప్రహరీ గోడను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

**వ్యాపారులు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే షెడ్లు, ప్లాట్ ఫాంలు**

**ములుగు అడిషనల్ కలెక్టర్ ఎం. సంపత్ రావు**



గ్రామీణ ప్రాంతాలలో నిర్వహణ చేపట్టే అంగళ్లకు వచ్చే వ్యాపారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే సౌకర్యాలు కల్పిస్తున్నామని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) తెలిపారు. ములుగు జిల్లాలో నిర్వహించే అంగళ్లలో సౌకర్యాలపై వివరాలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. పనుల నాణ్యతలో కూడా ఎలాంటి తేడాలు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన వివరించారు.

## రామచంద్రాపూర్ లో కిరాణం సీజ్

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవల తినుబండారాలు విషతుల్యం అనే శీర్షికన వార్త దినపత్రికలో కథనం ప్రచురితం అయ్యింది. దీనితో స్పందించిన ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రోహిత్ మండల వ్యవసాయాధికారి పరమేశ్వర్ తో కలిసి సంయుక్తంగా కిరాణం షాపును ఆకస్మిక తనిఖీ చేశారు. ఫుడ్ ఐటెం విక్రయించే కిరాణం షాపు మరియు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపు లు కలిసి నిర్వహిస్తుండగా గ్రామస్థుల సమాచారంతో వార్త దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన ఫుడ్ అధికారులు తనిఖీ చేసి నోటీసు ఇచ్చి షాపును సీజ్ చేసినట్లు రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమి సంహారక పురుగు మందులు, కిరాణం ఫుడ్ ఐటెంలు ప్రక్క ప్రక్కన పెట్టి అమ్మడం వలన ఫుడ్ ఐటెంలు విష తుల్యం అవుతాయని ఆయన తెలిపారు. అలాగే కిరాణం షాపుకు అనుమతులు లేవని ములుగు జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రోహిత్ వివరించారు. ఈ సందర్భంగా ములుగు మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## గుడుంబా పట్టివేత ఒకరిపై కేసు నమోదు

ప్రభాతవార్త, రేగొండ :

గుడుంబా తరలిస్తున్న మహిళను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్ సందీప్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని లింగాల క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనబడిన మహిళ వద్ద తనిఖీ చేయగా తొమ్మిది లీటర్ల గుడుంబా దొరికిందని ఎస్ఐ పేర్కొన్నారు. చిట్యాల మండలం పాసిగడ్డ తండాకు చెందిన లౌడ్య కవిత రేగొండ మండలానికి గుడుంబా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబా తయారుచేసిన, సరఫరా చేసిన, అమ్మిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వసతి గృహంలో పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పన

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆహారం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దు**

**వసతి గృహంలో అత్యవసర మరమ్మతు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలి**

**బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

వసతి గృహంలో ఉండి చదివే పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం నయా బజార్ లోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న స్టోర్ రూమ్, డార్మెటరీ లను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ కు వస్తున్న గుడ్లు, ఇతర సరకుల నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న డైట్ మెనూ, బెడ్స్ సౌకర్యం, తదితర వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహానికి ఉన్న అత్యవసర అంశాలపై నివేదిక అందించాలని వసతి గృహ వార్డెన్ సైదులు కు సూచించారు. 10 రోజులలో పూర్తి చేసే మరమ్మత్తులు, దోమల తెర, పెయింటింగ్ మొదలగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వసతి గృహంలోని విద్యార్థులకు అవసరమైన బ్లాంకెట్, ఇతర పరికరాలు వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత లోపాలు ఎవైనా ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది ఉండదని, వసతి గృహానికి వస్తున్న బియ్యం నాణ్యత అంశంలోనూ రాజీ పడవద్దని, నాణ్యమైన సరుకులు, బియ్యాన్ని మాత్రమే ఆమోదించి వాటిని వినియోగించి పిల్లలకు ఆహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహంలోని విద్యార్థులకు బంకర్ బెడ్స్ అందించేందుకు టెండర్లు పిలవాలని, వెంటనే పిల్లలకు బ్లాంకెట్ లు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్యాచ్ వర్క్‌లో కొరవడిన నాణ్యత

చిట్యాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త ;

మండల కేంద్రంలో గత రెండు రోజులుగా బీటీ రోడ్డు ప్యాచ్ వర్క్స్ నడుస్తున్నాయి. అయితే సంబంధిత కాంట్రాక్టర్ ప్యాచ్ వర్క్ లో సైతం నాణ్యతలేని పనులు చేపడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కంకరలో నామమాత్రంగా బిటిని కలిపి ప్యాచ్ వర్క్ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. గుంతల వద్ద పోసిన కంకర అరగంటలోపే లేచిపోయి తిరిగి గుంతలు దర్శనమిస్తున్నాయని మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ మరమ్మత్తు పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నాడని తెలిపారు. సంబంధిత అధికారులు పనులను పర్యవేక్షించి, నాణ్యత ప్రమాణాలు చేపట్టేలా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై**

ప్రభాతవార్త, రేగొండ :

గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్య పేట ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు టీచర్లు గా మారి విద్యా బోధన చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గా బొల్ల అన్వేష్, ప్రధానోపాధ్యాయులు గా వైనాల మనోజ్ పి.ఈ.డి గా బండి హరీష్,లు వ్యవహరించగా మిగతా విద్యార్థులు గురువులు గా మారి విద్యా బోధన చేశారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒంటేరు చంద్ర శేఖర్ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా అత్యంత పవిత్ర వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, విద్యార్థులు వివిధ పాఠ్యాంశాలను చక్కగా బోధించారని అన్నారు. పిల్లల్లో క్రమశిక్షణ, సమయ పాలన, వాక్చాతుర్యం పెంచడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుంది అని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా బక్క మాధవి, శ్రీనివాస్, చక్ర ధర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గిరిధర్ కృష్ణ,రాజేందర్,కుమార స్వామి,శ్రీధర్,కోటి లింగం, మహేందర్,శిరీష,కల్పనా కుమారి, శ్రీనివాస్ ప్రతాప్ , పాల్గొన్నారు. అనంతరం ఈ పాఠశాలలో చదివి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన గ్రామ విద్యార్థులు కాలే వెంకటేష్ , గుంటుక స్వప్న, ముదుపు రమేష్ , ఆలూరి ప్రవీణ్ , అమ్ముల శిరీష శాలువాలతో సత్కరించడం జరిగినది ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## మృతి చెందిన ఎస్ఐ కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక సాయం

**అండగా నిలిచిన 2020 బ్యాచ్ ఎస్ఐల బృందం**

ప్రభాతవార్త, రేగొండ :

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ హరీష్ కుటుంబానికి తన తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన రుద్రారపు హరీష్ ములుగు జిల్లా వాజేడు లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ వ్యక్తిగత కారణాలవల్ల తన సర్వీస్ వారితో ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. కాగా గురువారం వెంకటేశ్వర్ల పల్లిలో జరిగిన ఎస్సై దశదిన కర్మలో 2020 బ్యాచ్ కి చెందిన ఎస్సైలు హాజరయ్యారు. హరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరిష్ తల్లిదండ్రులకు 16 లక్షల 15 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి తల్లిదండ్రులకు బాండును అప్పగించారు. పరిష్ కుటుంబానికి అండగా నిలవడమే కాకుండా, రానున్న రోజుల్లో ఎలాంటి ఆపద వచ్చినా తోడుంటామని హామీ ఇచ్చారు. హరీష్ తో తమకున్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కన్నీళ్లు కార్చారు. ఎస్సై హరీష్ భౌతికంగా మా నుండి దూరమైన తన జ్ఞాపకాలు మా మదిలో నిత్యం పదిలంగా ఉంటాయని అన్నారు. హరీష్ దూరమైనా మీ కొడుకు లాగే 2020 బ్యాచ్ ఎస్ఐల మందిరం మీకు తోడుగా ఉంటామని ఆయన తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో 2020 బ్యాచ్ ఎస్సైలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన క్రీడాపోటీలు

<u>*చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త*</u>

చెన్నారావుపేట సిద్దార్థ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ముగిసాయి, ముగింపు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా చెన్నారావుపేట ఎంపిడివో శ్రీవాణి హాజరై మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాలలో పాల్గొన్నరన్నారు. క్రీడల వల్ల సహకార భావన, ఐక్యత పెంపొందిందని, యువతీ యువకులు ప్రతి రోజు గంటపాటు క్రీడలపై సమయాన్ని కేటాయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన శరీరం ద్వారానే మానసిక, శారీరక వికాసం జరుగుతుందన్నారు. జిల్లా రాష్ట్రస్థాయిలో కూడా చెన్నారావుపేట




మండలానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరచాలని కోరారు.

**-గెలుపొందిన జట్లు ఇవే...:** మండల స్థాయిలో గెలిచిన జట్ల వివరాలు ఇలా ఉన్నాయి. కబడ్డీ పురుషుల విభాగంలో ఉప్పరపల్లి ప్రథమ సిదాదర్థ హైస్కూల్, ద్వితీయ కబడ్డీ మహిళల విభాగంలో అమీనాబాద్, ప్రథమ పాపయ్యపేట, ద్వితీయ వాలీబాల్ పురుషుల విభాగంలో అమృతండా, ప్రథమ సిద్దార్థ హైస్కూల్, ద్వితీయ వాలిబాల్, మహిళల విభాగంలో అమృతండా, ప్రథమ అమీనాబాద్ ద్వితీయ, ఖోఖో మహిళల విభాగంలో ఉప్పరపల్లి ప్రథమ చెన్నారావుపేట కేజీబీవీ ద్వితీయ స్థానంలో నిలువగా వారికి ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ స్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, క్రీడల మండల ఇంచార్జి వీరగోని స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న, బిక్షపతి, రమేష్, కమలమ్మ, మంజుల, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండల కేంద్రానికి సులబ్‌కాంప్లెక్స్ మంజూరి

**-స్థలాన్ని పరిశీలించిన అధికారులు**

<u>*నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త*</u>



నల్లబెల్లి మండల కేంద్రానికి ఇటీవల దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్యశారదకు సులబ్‌కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడంతో దానికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఇటీవల మండల కేంద్రానికి సులబ్‌కాంప్లెక్స్‌ను మంజూరి చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డిఆర్‌డివో కౌసల్యదేవికి సులబ్‌కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేయడంతో డిఆర్‌డివో సిబ్బంది శ్రీనివాసరావు, రాములు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సులబ్‌కాంప్లెక్స్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ మండల కేంద్రానికి తమ తమ అవసరాల కోసం వచ్చే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు కాలకృత్యాలకు సంబందించిన విషయంలో ఇబ్బంది కలగడాన్ని గమణించి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్‌డివో అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఏది ఏమైనప్పటికి నల్లబెల్లి మండల కేంద్రానికి సులబ్‌కాంప్లెక్స్ మంజూరి కావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వీరి వెంట జాతీయ ఉపాధిహామి పథకం ఈసీ రాజు, స్థానిక పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## బాధితురాలుకు ఫోన్ అందచేసిన సీఐ దామోదర్‌రెడ్డి

<u>*జనగామ టౌన్, డిసెంబరు12 ప్రభాతవార్త :*</u>



బస్టాండ్‌లో ఫోన్ పోగొట్టుకున్న బాధితురాలుకు సీఐ దామోదర్‌రెడ్డి అందచేశారు. గురువారం పాలకుర్తి నుంచి నల్గొండకు వెళ్లుతున్న మహిళ భాగాల రాధ జనగామ బస్టాండ్‌లో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా బస్టాండ్ ఔట్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న యుగేంధర్ అనే కానిస్టేబుల్ ఫోన్‌ను దొరకబట్టారు. మహిళ పోగొట్టుకున్న మొబైల్‌ను కానిస్టేబుల్ యుగంధర్ స్పందించి వెంటనే దొరకపట్టడంపట్ల అతడిని సీఐ దామోదర్‌రెడ్డి అభినందించి బాధితురాలుకు మొబైల్ ఫోన్‌ను అందచేశారు.

## ఆర్‌బిఐ సహకారంతో ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కార్యక్రమం

<u>*నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త*</u>




శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో ఆర్‌బిఐ సహకారంతో ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ లీడ్ బ్యాంక్ ఎల్‌ఎఫ్‌సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కరచారి, మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యతపైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధానమంత్రి సురక్షబీమా యోజన ప్రథమ మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పిఎంఇ. జిపిఎస్, బిఎఫ్‌సి, ఫిక్స్‌డ్/ టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బిఎస్‌బిడి, టాక్స్‌లిబిలిటి ఆఫ్, ఎఫ్డి/ఆర్డి అకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌటూడూ ట్రాన్సక్షన్స్, కేవైసి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లెట్స్, యూపీఐ/యూఎస్ఎస్‌డి/ ఎఇపిఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కీమ్, సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్‌బి-ఐవోఎస్, 2021 పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

## సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీరెడ్డి

<u>*దేవరుప్పుల, డిసెంబరు12 ప్రభాతవార్త :*</u>



దేవరుప్పుల మండలం కొల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు భాషంపల్లి సందీప్ ఇటీవల మరణించగా గురువారం పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి వారి ఇంటికి వెళ్ళి సందీప్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బాదిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీమాతో ధీమా..

<u>*బచ్చన్నపేట, డిసెంబరు12 ప్రభాతవార్త :*</u>



బీమాతోనే కుటుంబానికి దిమా అని కట్కూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్ అన్నారు. గ్రామంలో ఉన్న పలువురి ఆటో డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు ఆకస్మిక ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వారికి తన వంతు సహకారంగా రూ.10 లక్షల ప్రమాద బీమాను తన సొంత ఖర్చులతో చేయించారు. ఇందుకు గాను వారందరూ తాజా మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్ సహకారానికి అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముషిని శ్రీశైలం గౌడ్ మాజీ సర్పంచ్ ముసిని ఎల్లయ్యగౌడ్ ఏనుగుల అశోక్, ఎనుగుల ఎర్ర శ్రీనివాస్, పబ్బాల రాజు, ఏనుగుల ప్రశాంత్, గుడుగుల రాజు, ఏనుగుల శ్రీనివాస్, మరికింది రాజు, ఎనుగుల ప్రవీణ్, బోయిన్ శ్రీకాంత్, రెడ్డి నరేష్, బోయ శ్రీనివాస్, తొడుపునూరి సతీష్, టేకులపల్లి రవి, మేకబొడ్డు లింగం తదితరులు పాల్గొన్నారు.

## మండల సమైక్య సిబ్బంది పనితీరు ఆదర్శనీయం

<u>*చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త*</u>



రుణాలు తీసుకోవడం తిరిగి చెల్లించడంతో పాటు అన్ని రంగాల్లో చెన్నారావుపేట మండల సమైక్య సిబ్బంది పనితీరు ఆదర్శనీయమని ఎస్బీఐ మేనేజర్ మోహన్‌కాంత్ అన్నారు. పనితీరు విషయంలో మండల సమైఖ్య ఇటీవలే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రన్నింగ్ ట్రోఫిని అందుకుంది. దీనిని పురస్కరించుకొని స్థానిక బ్యాంకులో ఏపీఎం ఈశ్వర్‌తో పాటు సమాఖ్య సిబ్బందిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ సిబ్బంది పనితీరుతో మా బ్యాంకుకు 100 శాతం రికవరి ఉందని, మహిళలు కూడా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రాభోయే రోజులలో ప్రతి సంఘము కార్పస్ నిలువలతో ఆదర్శవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమైక్య ట్రోఫిని కైవసం చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు హైమ, మమత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మాణిక్యం, మంజుల, సుజాత, శ్రీలత, వివోఏలు సుధా, ఆమని, మంజుల, పర్వీన్, కుమారస్వామి, శ్యామ్, శరత్‌బాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

<u>*చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త*</u>

పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలంటూ మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా నేషనల్ ఇంక్రిమెంట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను ప్రొవైడ్ చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హెల్త్ కార్డులు కారుణ్య నియామకాలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదర్కొంటున్నారన్నారు. కావున ప్రభుత్వ మోడల్ స్కూల్‌ల పట్ల స్పందించి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఎంటిపి టిస్, ఎంఎస్‌టిఎ బాధ్యులు జి.సురేష్, ఎస్.మహేందర్, నల్లతీగల యాకయ్య, యాకూబ్, సూరిబాబు, పి.సుధాకర్, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.






## డిటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

### మండల అధ్యక్షులుగా రాంసింగ్ నాయక్

### మండల ప్రధాన కార్యదర్శిగా విజయకుమార్

*మహాముత్తారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, కార్యదర్శి భోజ్య నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షులుగా జే రాంసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బి.విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జి భాస్కర్, బి భాగ్యలక్ష్మి, ఎండి షరీఫ్, ఏ తిరుపతి, కార్యదర్శులుగా సిహెచ్ విజయ్ కుమార్, బి మంజుల, ఎస్ అపర్ణ, ఏ ప్రవీణ్, ఎం చైతన్య, జిల్లా కౌన్సిలర్స్ గా ఏ తిరుపతి, సిహెచ్ ప్రభాకర్, దేవ్ సింగ్, డి రత్నకుమారి, ఎల్ ప్రకాష్, ఏ మల్లేష్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఈ రాజు, కే వెంకటేష్, బి రాజబాబు, అమ్రిన్ సుల్తానా, పీ వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు

### విజేతలకు బహుమతులు ప్రధానం

*కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



సీఎం కప్ 10, 11, 12లలో గత మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా మూడవరోజు ముగింపు కార్యక్రమానికి కాటారం మండల ఎంపీడీవో అడ్డూరిబాబు ,తహసీల్దార్ నాగరాజు, ఎస్సై మ్యాక అభినవ్ గ,ఎంపీ ఓ పిల్లి వీరాస్వామి, ట్రైబల్స్ స్కూల్ ప్రిన్సిపల్ లాలు లు గెలుపొందిన బాలుర విభాగంలో కబడ్డీ కాటారం టీం , ట్రైబల్ స్కూల్ వాలీబాల్, కోకో టీం, బాలికల విభాగంలో కబడ్డీ ట్రైబల్ గురుకుల స్కూల్, కోకో వాలీబాల్ లో ఆశ్రమ పాఠశాల మేడిపల్లి ,క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పిఈటి, పీడీలు విజయలక్ష్మి, శ్రీనివాస్, శ్రీధర్, వీరన్న రమేష్, రాజేశ్వరి, శ్రీవిద్య, గౌతమి,మజీం వెంకటేష్, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పైన జరిగిన దాడిని ఖండిస్తున్నాం

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్

*కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



సినీ నటుడు మోహన్ బాబు తన నివాసం వద్ద తన తనయుడు మనోజ్ మీడియానీ పిలిచి కుటుంబంలో జరుగుతున్న వ్యవహారాలను మీడియా ద్వారా సమాజానికి తెలియ జేయడం జరిగిందని ధర్మసుబ్బాసి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో ఆరోపించారు. దానిపై వివరణ అడిగే క్రమం లో మోహన్ బాబు మీడియా జర్నలిస్టుల పైన దాడి చేయడం జరిగిందని అన్నారు. ఈ దాడినీ పూర్తిగా ధర్మ సమాజ్ పార్టీ ఖండిస్తుందని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు లపై ఎవరు దాడి చేసిన కఠిన చర్యలు తీసుకొనేలా కొత్త చట్టం తీసుకురావాలని ధర్మ సమాజ్ పార్టీ గా సూచన చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన ప్లాంటేషన్‌ను సందర్శించిన జిల్లా అటవీ అధికారి

*కాటారం, డిసెంబర్ 11, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని కొత్తపల్లి బీట్ పరిధిలో 60హెచ్ఏ ఎస్ఎంఎం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్లాంటేషన్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి సిబ్బందితో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అటవీశాఖ సిబ్బందికి ప్లాంటేషన్ నిర్వహణ తీరు ప్లాంటేషన్ పెంపకానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడవి రేంజ్ అధికారి శేఖర్, సెక్షన్ అధికారి సంతోష్, బీట్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

## సిలిండర్ల దొంగతనాల కేసులో వ్యక్తి రిమాండ్

*మహదేవపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



మహదేవపూర్ గ్రామంలోని పోచమ్మ వాడలో గల అడప లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఇంట్లో సిలిండర్లు దొంగతనానికి గురయ్యాయని, ఈనెల 10న ఫిర్యాదు చేయగా, అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మహదేవపూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహదేవపూర్ గ్రామానికి చెందిన చీలం పవన్ కుమార్ అనే నిందితుడు అని గుర్తించిన్నట్లు తెలిపారు. పోలీసులు గురువారం నిందితుడైన చీలం పవన్ కుమార్ ని అరెస్టు చేసి, పంచుల సమక్షంలో అతని దగ్గర మొత్తం ఆరు గ్యాస్ సిలిండర్లను రికవరీ చేసి కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం మహదేవపూర్ పోలీసులు తెలిపారు.

## 108లో గర్భిణీ ప్రసవం

### మగ బిడ్డకు జన్మనిచ్చిన దుర్గం సాంబలక్ష్మీ

*కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



కాటారం మండలానికి చెందిన దుర్గం సాంబలక్ష్మికి పురిటి నొప్పులు రాగా వా రు 108 కి కాల్ చేయగానే కాటారంలో ఉన్నటువంటి 108 అంబులెన్స్ అక్కడికి వెళ్లి వారిని కాటారం నుండి భూపాలపల్లి డిస్టిక్ హాస్పిటల్ తీసుకువస్తుండగా దారి మార్గ మధ్యలోనే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లో ఉన్నటువంటి టెక్నీషియన్ గమనించి మేడిపల్లి సమీపంలోని టోల్గేట్ వద్ద నార్మల్ డెలివరీ చేయడం జరిగిందని 108 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ గురువారం తెలిపారు. వారికి మగ బిడ్డ జన్మించడం జరిగిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు. వారిద్దరిని భూపాలపల్లి డిస్టిక్ హాస్పిటల్ కి తీసుకువెళ్లి అడ్మిట్ చేసినట్లు తెలిపారు. ఇందులో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీకాంత్ మరియు పైలట్ ప్రవీణ్ కుమార్ మరియు ఆశ పద్మ ఉన్నారు.

## విద్యార్థుల్లో మానసిక సమస్యలపై అవగాహన

*మల్హార్ రావు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని నివారించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలి మానస్ ప్రోగ్రాం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ లోని ప్రముఖ సైకాలజిస్ట్ మనోజ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడకుండా ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ దేవి ,అధ్యాపకులు , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి అప్పగింత

*మహదేవపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



మహదేవపూర్ గ్రామానికి చెందిన 108 అంబులెన్స్ డ్రైవర్ గొండ ప్రవీణ్ తనకు చెందిన వివో కంపెనీ మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు. కాగా మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు సియిఐర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోను గుర్తించి గురువారం రోజున అతడికి అప్పగించడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోను ను గుర్తించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్ ను ఎస్సై కే .పవన్ కుమార్ అభినందించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

*బిచ్చన్నపేట, డిసెంబరు12 ప్రభాతవార్త :*




బచ్చన్నపేట మండలశాఖ ఆధ్వర్యంలో జరిగిన బయాలజీ టాలెంట్ టెస్టను బచ్చన్నపేట జడ్పీహెచ్ఎస్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి బహుమతులను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ డాక్టర్ కల్నల్ డా.సి.నరేందర్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిరెడ్డి అకాడమీ, జనగామ జిల్లా ప్రతినిధి గొట్టె కనకయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిప్రాయపడ్డారు. విజేతలుగా ప్రథమ బహుమతి భార్గవి (జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పొచ్చన్నపేట), ద్వితీయ బహుమతి బి.కావ్య (జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కట్కూర్) ఎంపికయ్యారు. బయలజికల్ సైన్సు మండల కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయులు గట్టు రామచంద్రం, సుదీర్ రెడ్డి, స్పందన, శ్రీనివాస్, జీవనకుమారి, నర్సిహ్మారెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సు

*తరిగొప్పుల, డిసెంబరు12 ప్రభాతవార్త :*

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం అని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీ.జి.ఆర్.ఎఫ్) చైర్మన్ ఎన్.వి.వేణుగోపాల చారి తెలిపారు. మండలకేంద్రంలోని స్థానిక విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. వీటిని పరిశీలించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ మీటర్ల రీడింగ్ సకాలంలో తీయాలన్నారు. సమస్యలను స్థానిక అధికారులు పరిష్కరించనప్పుడు తగిన ఆధారాలతో ఫోరం దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకురావాలన్నారు. అప్పుడు సేవల జాప్యానికి పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫోరంలో కేసులు వేయడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు కే. రమేష్, ఆర్.చరణ్ దాస్, నాగేందర్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి!



ప్రభాతవార్త హన్మకొండ (విద్యావిభాగం) డిసెంబర్12

: తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిలా పార్కు వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి షఫీ, దొనికెల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 800 లకు పైగా 9 విబాగాల ఉద్యోగులు తమ సమ్మెలో భాగంగా మూడవ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.రెగ్యులరైజ్ కు ప్రభుత్వానికి సమయం కావాలనుకుంటే, తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19325 మంది 9 విబాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఉద్యోగాలకు కావలసిన అర్హతలతో రూల్ అఫ్ రిజర్వేషన్ , రోస్టర్ కం మెరిట్, ఇంటర్వ్యూ / రిటన్ టెస్టుల ద్వారా నియమించబడ్డామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగానైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తుందో ఆవిధమైన అన్ని అన్ని సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేశారు. ఈ సమ్మె కారణంగా హన్మకొండ, వరంగల్ జిల్లాల కాంప్లెక్స్ పాఠశాలలు, ఎంఆర్సీ కార్యాలయాలలో నాణ్యమయిన పనులు నిలిచిపోయాయి. అలాగే 23 కేజీబీవీ లలో బోధన నిలిపివేయనున్నట్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మానవతా దృక్పథంతో 15 నుండి 18 సంవత్సరాలుగా పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులు కృషి చేస్తున్నారన్నారు. ఈ శ్రమను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే స్పందించి బేసిక్ పే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రవిందర్ రాజు , ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, వివిద ఉపాద్యాయ సంఘాల నాయకులు తదితరులు సమ్మెలో పాల్గొని సమగ్ర శిక్ష న్యాయమైన డిమాండ్లను అధికారంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలను చ చేస్తూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తమమద్దతు ఉంటుందని తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సర్వీసు కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు

**మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి**

డిసెంబర్ 12, ప్రభాతవార్త బాలసముద్రం

:ఆర్టీసీ ఉద్యోగులలో సర్వీస్ నిమిత్తం వివిధ కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. లేబర్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా ,ఆర్టీసీ ఎండీ సజ్జనార్ , ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య సభ్యులుగా ఈ త్రిసభ్య కమిటీ పనిచేయనుంది. ఆర్టీసీలో విధుల్లో ఉన్న ఉదో ్యగుల్లో గతంలో సర్వీస్ రివ ూ వల్ కేసులు నమోదైన వాట ిపై ఈ కమిటీ పరిశీలి ంచ నుంది. ఇప్పటికే ప్రజావాణి లో ఆర్టీసీ కి సంబందించిన సర్వీస్ రిమువల్, తదితర కేసుల విష యమై ఫిర్యాదులను ఈ త్రిసభ్య కమిటీ పిలిచి రివ్యూ చేయనుంది. త్రిసభ్య కమిటీ కేసులో ఉన్న మెరిట్స్ ను బట్టి ఆర్టీసీ యా జవ ాన్యానికి రికమెండ్ చేయనుంది..



## కష్ట జీవుల కడలి తరంగం కామ్రేడ్ సోమ రాజన్న

డిసెంబర్ 12, ప్రభాతవార్త

బాలసముద్రం :దోపిడీ అవినీతి పాలకులు పోయి కష్టజీవుల రాజ్యం రావాలని నిరంతరం పరితపించి తుది వరకు ఎర్ర జెండా పట్టుకుని పోరాడిన యోధుడు కామ్రేడ్ సోమ రాజన్న అని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ పిలుపునిచ్చారు. ఈరోజు ఎంసిపిఐ(యు) నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ఓంకార్ లో పీడిత తాడిత ప్రజల ఉద్యమ నాయకుడు పార్టీ అగ్ర నేతల్లో ఒకరు కామ్రేడ్ సోమరాజన్న పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి నిజాయితీకి సిద్ధాంతాన్ని కట్టుబడి పనిచేసిన గొప్ప మార్క్సిస్టు నాయకుడు కామ్రేడ్ సోమరాజన్న అని అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ కోసం ప్రజల కోసం నిక్కచ్చిగా పనిచేసే తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన యోధుడు కామ్రేడ్ సోమ రాజన్న అని ఆయన ఆశయాలను సాధించడం అంటే శ్రమజీవుల హక్కుల కోసం పోరాటమేనని అందుకోసం కార్యకర్తలు నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐతం నాగేష్ అప్పనపురి నర్సయ్య మాలి ప్రభాకర్ విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి మండల స్థాయిల నిర్వహించిన సీఎం కప్ 2024



..రాయపర్తి ప్రభాత డిసెంబర్ 12

పురుషుల విభాగంలో కబడ్డీలో కాట్రపల్లి ప్రథమ స్థానం , రాయపర్తి ద్వితీయ స్థానం, కోకోలో పెరికేడు ప్రద మస్థానం కొండూరు ద్వితీయ స్థానం, వాలీబాల్ లో ఊకల్, ప్రథమ స్థానం , కాట్రా పెల్లి ద్వితీయ స్థానం గెలుపొందినట్టు మరియు మహిళల క్రీడలు కబడ్డీ ప్రథమ స్థానం బంధన పెల్లి ద్వితీయ స్థానం ఊకళ్ళు వాలీబాల్ ప్రథమ స్థానం క ఊకళ్ళు ప్రథమ స్థానం కొండాపురం కోకో ప్రథమ స్థానం కొండూరు ద్వితీయ స్థానం పెరికేడు గెలుపొందినట్టు రాయపర్తిస్పెషల్ ఆఫీసర్ నావామణి ఎంపీడీవో కిషన్ ఎమ్మార్వో శ్రీనివాస్ కృష్ణమూర్తి ఉప్పలయ్య ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాస్ పిడి రాయపర్తి లక్క నాగరాజు పిడి కొండూ ర సమ్మయ్య వీడి కాట్రపల్లి అన్వర్ పిడి కొండాపురం సందీప్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల నుండి ఇబ్బందులు కలగకుండా చూడాలి



కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మార్కెట్‌కు ఉత్పత్తులు తరలించే రైతులకు వ్యాపారుల నుండి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు కోరారు. ఈమేరకు గురువారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గంట సంజీవరెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తులు విక్రయించిన రైతులకు వ్యాపారుల నుండి సత్వర చెల్లింపులు జరిగేలా చూడాలని, ఈ దిశగా నూతన పాలకవర్గం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో చాంబర్ఆఫ్‌కామర్స్ మాజీ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, ప్రత్యేకశ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మెండు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.




## ఎంసీఏ మూడో సెమిస్టర్ పరీక్ష వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈనెల 19న జరిగే ఎంసీఏ మూడో సెమిస్టర్ పరీక్షను గ్రూప్ 2 మరియు ఆర్ ఆర్ బి పరీక్షల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షను మళ్లీ నిర్వహించే తేదీని తర్వాత ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయండి

.శాయంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త:



శాయంపేట మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నేడు , రేపు చేపట్టబోతున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల అమరేందర్ మహారాజ్ పిల ుపుని చ్చారు.అణగారిన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ప్రజలకు మోలిక వసత ులు విద్య, వైద్యం ,ఉపా ధి,ఇల్లు,భూమి ఐదు గ్యారంటీలను ప్రభుత్వమే అమలు చేయాలని,నిరుపేద ప్రజ లకు ప్రభుత్వమే రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించాలనే ప్రధా నమైన డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే రిలే నిరాహార దీక్షలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు,ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మెంబర్ గా బాసాని చంద్రప్రకాష్.

శాయంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త



:శాయంపేట గ్రామ నివాసి బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర మినిమం వెజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ గా ఎన్నికైనట్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .చంద్ర ప్రకాష్ 1982లో కాంగ్రెస్ పార్టీలో చేరి, అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తూ అంచలంచెలుగా ఎదిగారు. 1992 లో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్గా, 1995 లో శాయంపేట గ్రామ సర్పంచిగా, 2001 లో ఎంపీపీగా, శాయంపేట చేనేత సొసైటీ చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టారు. తన భార్య రమాదేవిని ఎంపీపీగా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా ఎంపిక కాబడ్డారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చైర్మన్ జనక్ ప్రసాద్ లకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చంద్రప్రకాష్ వెల్లడించారు.

## మీడియా ప్రతినిధి రంజిత్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

గంగారం డిసెంబర్ 12ప్రభాతవార్త

సినీ నటుడు మోహన్ బాబు గిజు9 ప్రతినిధి రంజిత్ పైన చేసిన దాడి రాజ్యంగా విరుద్ధం అని మహబూబాబాద్ జిల్లా తుడుదెబ్బ అధ్యక్షుడు సువర్ణపక వెంకటరత్నం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మీడియా పైన దాడులు తీవ్రం అవుతున్నాయి, మీడియా పైన దాడిని పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛ పైన జరిగిన దాడిగా అభివర్ణించున్నాము మీడియా పై ఆధారపడి అంచలంచలుగా ఎదిగిన మోహన్ బాబు ఈ విధంగా వ్యవహరించడం తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దినట్టే, ప్రజలకు పాలకులకు వారధిగా ఉండే మీడియాకు భద్రత అవసరం, ఈ దాడికి పాల్పడ్డ మోహన్ బాబు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు

# పండుగలా నూతన డైట్ కార్యక్రమాన్ని నిర్వహించాలి





**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఈనెల 14న గురుకుల హాస్టళ్ల లో ప్రత్యేక కార్యక్రమం.అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి. విద్యార్థుల తల్లులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలి.ములుగు జిల్లా ప్రభాత వార్త,గురువారం కలెక్టరేట్ సమావేశ వేశ మందిరంలో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో ఈనెల 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 84 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200 పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకం గా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతి నిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. వంట శాలలు, పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని ఆదేశించారు.ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. భోజనం క్వాలిటీ, క్వాంటిటి పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికా హారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణా లతో పాటు ఇతర మౌలిక సదు పాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమా ణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అంది స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడి ఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి: జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

***ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :***

విద్యార్థులు విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకొని నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని, మూస పద్ధతిలో కాకుండా విభిన్న ఆలోచనల ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకొని ముందుకు సాగాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారు అన్నారు. ములుగు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఈవో జి పాణిని గారి అధ్యక్షతన నిర్వహించ బడిన రెండు రోజుల బాల వైజ్ఞానిక ప్రదర్శిని మరియు ఇన్స్పైర్ మనక్ ముగింపు సమావేశంలో వారు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు మెమొంటోలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని మరియు ఇన్స్పైర్ మనక్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మరియు కమిటీ కన్వీనర్లు సభ్యులను డీఈవో గారు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడినటువంటి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి గైడ్ టీచర్లు మరియు ప్రధాన ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. మరియు కార్యక్రమం విజయవంతం చేయుటకు సహకరించినటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యాశాఖ నుండి నిర్వహించే అన్ని కార్యక్రమాలలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ములుగు జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో విద్యాపరంగా మొదటి స్థానంలో ఉంచుటకు కృషి చేయాలని అన్నారు.అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ 284 కి పైగా ఎగ్జిబిట్లు తీసుకువచ్చి విద్యార్థులలో సైన్స్ పై మక్కువను పెంచడానికి కృషి చేస్తున్నటువంటి సైన్స్ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.



మరియు జిల్లా స్థాయిలో నిర్వహించబడే వివిధ సైన్స్ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొనాలని విద్యార్థులకు సైన్స్ పై మక్కువను పెంచి, శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించాలని వారు అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించినటువంటి సమస్త యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు కమిటీ కన్వీనర్లు మరియు వేదికను సమకూర్చినటువంటి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, జి రమాదేవి, గుల్లపెల్లి సాంబయ్య, సైకం శ్రీనివాసరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు ప్రభాకర్, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, జి వి వి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సోమారెడ్డి, తిరుపతి, విద్యాసాగర్, వినోద్ కుమార్, ఝాన్సీ, బాణాల సుధాకర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు మరియు జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిలాషులు పాల్గొనడం జరిగింది.

# రామ్మూర్తిని పరామర్శించిన గోవింద నాయక్

***ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :***

ములుగు జిల్లా టీ న్యూస్ రిపోర్టర్ పోలోజు రామ్మూర్తి కి ఇటీవల భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదం జరుగగా నేడు వారి స్వగ్రామం లక్ష్మీదేవిపేటలో రామ్మూర్తి ని జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పరామర్శించి,ప్రమాదం జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు భారాస మండల అధ్యక్షులు పార్లమెంటు శ్రీను,భారాస నాయకులు సాని కొమ్ము ఆదిరెడ్డి,అనుముల సురేష్, బాబు,అంతటి రాము పాల్గొన్నారు.



# ములుగు వార్త

## బాలల పరిరక్షణ కమిటీ బలోపేతం పై అవగాహన

**చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**



**ములుగు ఎంపీఓ రహీం ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో ఈరోజు గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎం పి ఓ రహీమ్ ముఖ్య అతిథిగా పాల్గొని, కమిటీ సభ్యులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతం ద్వారా పిల్లల సంక్షేమం మరియు రక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పిల్లల సమస్యలను పరిష్కరించడంలో కమిటీ ముఖ్య భూమిక పోషించాలన్నారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారికి సమస్యలు ఎదురైనప్పుడు, వాటిని వెంటనే తెలియజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. సమస్యలపై తగిన సమాచారాన్ని ఫోన్ ద్వారా అందించటం వల్ల పరిష్కార మార్గాలు వేగంగా లభించగలవని ఆయన స్పష్టం చేశారు.కమిటీ సభ్యులు గ్రామంలో పిల్లల విద్య, ఆరోగ్యం, మరియు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. అలాగే, బాల్య వివాహాలు, శారీరక మరియు మానసిక వేధింపులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో స్థానిక గ్రామపంచాయతి స్పెషల్ ఆఫీసర్ నర్సయ్య గారు , పంచాయతీ కార్యదర్శి గారు ,సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ విక్రమ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు ఆశలు,గ్రామ పెద్దలు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి గ్రామం ఈ విధమైన సమావేశాలు మరియు చర్చలను నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం స్పష్టం చేశారు.

## సీఎం కప్ క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి గార్ల జోహార్ రెడ్డి.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలో గురువారం జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామీణ ప్రాంత యువకుల్లో దాగి ఉన్న, క్రీడా నైపుణ్యానికి బయటికి తీసి వారికి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో చోటు దక్కించుకోవడానికి క్రీడాకారులను పలు రకాలుగా క్రీడలను ప్రోత్స హించడానికి సీఎం కప్ పోటీలలో దోహద పడతాయని,మండల పరిషత్ అభివృద్ధి అధికారి గార్ల జోహార్ రెడ్డి అన్నారు. జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల క్రీడా మైదానంలో రెండు రోజులపాటు క్రీడా పోటీలను నిర్వహించి గురువారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గార్ల జోహార్ రెడ్డి హాజరై గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడలలో గెలిచిన విజేతలకు ఫస్ట్,సెకండ్, పార్టీ సిపేషన్స్ ధ్రువీకరణ పత్రములను, జోహార్ రెడ్డి విజేతలకు అందజేశారు. సీఎం కప్ క్రీడలలో జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో క్రీడాకారులు 16122024 రోజున జిల్లా స్థాయి క్రీడలలోపాల్గొంటారని అన్నారు. ఏదైనా స్నేహిత భావంతో ఆడాలని, తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలిచిన ఓడిన నిరాశ నిస్పృహలకు లోను కావద్దని, ముమ్మందు జరిగే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చూసుకోవాలన్నారు. ఈడ పోటీలతో స్నేహం మరింత బలోపేతం అవుతుందని, ఆ దిశగా క్రీడాకారులు తమ వంతు ప్రయత్నాలు చేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమాలో ఎం ఈ ఓ గొంది దివాకర్, ఎం పి ఓపూణెం శరత్ బాబు, పీటీలు సుధాకర్ కనకయ్య, సమ్మయ్య, రాజు అవంతిక, సరిత, విద్యార్థిని విద్యార్థులు, సబ్ జూనియర్ విభాగం,సీనియర్ క్రీడాకారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహస్వామి గుడి అభివృద్ధిని పట్టించుకోరా..?





**బంజర ఎల్లాపూర్ సమీప అడవుల్లో గుట్టపై గుడి**

**గుప్త నిధుల కోసం కూల్చిన దుండగులు**

**ప్రతి ఏడాది గంగారం, గౌరబోయిన వంశస్థులే జాతర నిర్వహణ**

**శిథిలమైన ఈ గుడిని ఎండోమెంట్ అధికారులు పట్టించువాలి**

**వేసవిలో నిర్వహించే జాతరకు భారీ ఎత్తునపాల్గొనే భక్తులు**

**తాడ్వాయి,డిసెంబర్ 12, ప్రభాతవార్త:** కాకతీయ రాజులు ములుగు ఏజెన్సీలో చాలా గుడులు నిర్మించారు. ఆ గుడులలో బంజర ఎల్లాపూర్ నర్సింహస్వామి గుడి ఒకటిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆధరణ కరువైన ఈ గుడి అధికారుల దృష్టిలో పడలేదు. బంజర గ్రామ సమీపంలో గుట్టపై నర్సింహ స్వామి గుడి ఉండటం చాలా పురాతన కాలంలోనిది. 12వ శతాబ్దం లోని కాకతీయ రాజుల కాలంలో గుట్టపై వెలసిన ఈ లక్ష్మీ నర్సింహస్వామి ఈ మధ్య కాలంలో వెలుగులోకి వచ్చింది. నైజాం ప్రభుత్వ పాలనలో కాకతీయ రాజుల ఆజ్ఞలతో పూజలు నిర్వహించేవారని పూర్వ కాల పెద్దలు తెలియజేస్తున్నారు. తిరువాయిముడి లక్ష్మీనర్సయ్య వంశస్థులు ఈ గుడిలో పూజలు చేసేవారు. ఇతని ముత్తాత పూజారిగా పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది మార్చిలో జాతర నిర్వహించేవారు. గంగారం గౌరబోయిన వంశస్థులు లక్ష్మీనర్సింహస్వామికి వరపూజ చేసి వివాహం జరిపేవారు. మరుసటి రోజున జాతర నిర్వహించేవారు. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేవారు.

**అడవిలో గుట్టపై ఉన్నగుడి వెలుగులోకి :**

అడవిలో గుట్టపై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి గుడి కాకతీయుల పరిపాలనలోనే వెలుగులోకి వచ్చినట్లు పూర్వకాలం పెద్దలు తెలిపారు. ఈ గుడిలో పూజలు చేయాలని దూప,దీప నైవేద్యం చేయించాలని కోరారు. అప్పుడుప్పుడు తిరువాయిముడి వంశస్థుల్లో లక్ష్మీనర్సయ్య ముత్తాత లక్ష్మయ్య తండ్రిని పిలిచి పూజారిగా ఈ గుడిలో ఉంచారు. లక్ష్మీనర్సయ్యకు మూడవ తరం 1939 వ సంవత్సరానికి ముందు అప్పటి నుండి పూజలు చేయడం,గంగారం గ్రామస్థుతో జాతర నిర్వహణకు పూనుకున్నారు. పూర్వకాలం పెద్దల ద్వారా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన కొద్దిపాటి మంది మాత్రమే జాతరకు వచ్చేవారు. రంగాపూర్‌కు చెందిన ఇర్ప వెంకటయ్య ఈ జాతరకు వచ్చేవారు. ఆ కాలం నుండే ప్రతి ఏడాది మార్చిలో ఈ జాతర నిర్వహణ పెద్దగా చేస్తున్నారు.

**ఈ గుడిని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలి :**

ఈ గుడి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గుప్త నిధుల కోసం దుండగులు తవ్వకాలు చేసి కూలగొట్టారని ఎండొమెంట్ అధికారులను పంపించి గుడిని తిరిగి నిర్మిస్తే కాటాపురం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు జాతరకు పెద్ద ఎత్తున వస్తారని అన్నారు. 18 గ్రామాల ప్రజలు బంజర ఎల్లాపూర్ సమీపంలోని లక్ష్మీనర్సింహస్వామి గుడి వద్ద జరిగే జాతరకు హాజరై మొక్కులు సమర్పించుకుంటారని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్‌కానీ, మంత్రి సీతక్కగానీ చొరవ తీసుకొని గుడిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఏజెన్సీ అడవుల్లో పెద్దపుల్లి..!

**ఆహారం కోసమే అడవుల్లో తిరుగుతున్న వైనం**

**తాడ్వాయి అడవుల్లో తిరుగుతున్నట్లు నిర్ధారించిన ఫారెస్టు అధికారులు**

**పత్తి చేనుల్లో కాపలాకు వెళ్లిన రైతులు గమనించారు**

**అడవుల్లో వెతుకుతున్న ఫారెస్టు అధికారులు**

**అడవులను గుర్తించమే కానీ చూసిన దాఖలాల్లేవు**





**తాడ్వాయి,డిసెంబర్ 12, ప్రభాతవార్త:** ఆహారం కోసం ఏ జంతువు అయినా అడవుల్లో సర్వసాధరమైంది. కానీ పెద్ద పులి మాత్ర రెండు రోజులుగా తాడ్వాయి అడవుల్లో సంచరిస్తున్నట్లు ఫారెస్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు. వారం రోజుల క్రితం మంగపేట మండలం,తిమ్మాపురం, మల్లూరు, కోమటిపల్లి అడవుల్లో వాగుల వెంట తిరుగినట్లుగా ఫారెస్టు అధికారులు అడవులను గుర్తించారు.మరుసటి రోజు అటు నుండి తాడ్వాయి అడవుల్లోకి వచ్చినట్లుగా సమీప గ్రామాల రైతులు అంటున్నారు. దామరవాయి, పంబాపురం, గ్రామాల సమీప అడవుల్లోకి వచ్చినట్లు చూసిన రైతులు ఆనోటా ఈ నోటా అనడంతో మండల కేంద్రంలోని ఫారెస్టు అధికారులకు తెలిసింది.ఇదిలా ఉండగా, పెద్ద పులి ఆగడాలు అనేది ఏడాది క్రిందట మేడారం, బయ్యక్కపేట, కొడిసెల, ఊరట్టం, దామరవాయి, అడవుల్లో సంచరించింది. మళ్లీ దాని ఆగడాలు లేకుండా పోయాయి. తాజాగా తాడ్వాయి అడవుల్లో ప్రవేశించినట్లు తెలియడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వాగుల వెంబడి సీసి కెమెరాల నిఘా ఉంచినట్లు తెలిసింది.

**ఆహారం కోసం పులి సంచారం :**

ఆహారం లభించకపోవడంతో ఒక ఏరియా అడవుల నుండి మరొక ఏరియాల్లో సంచరిస్తుందని ఫారెస్టు అధికారులు అంటున్నారు. మంగపేట ఏరియా అడవుల నుండి తాడ్వాయి మండలం, పంబాపురం, దామరవాయి, అడవుల్లోకి వచ్చి పంటచేలలో తిరిగినట్లు అడుగురలు చూసి గుర్తించారు. ఐదు నుండి పది మంది వరకు బీట్ అధికారులు, సెక్షన్ అధికారులు పులి జాడలను కనిపెట్టినట్లు తెలిపారు. ఆహారంకోసం గ్రామాల సమీపంలో అడవుల వెంబడి తిరుగుతుందన్నారు.

**అడవి సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :**

అడవి సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్టు అధికారులు సూచించారు . పగలు కానీ, రాత్రి కానీ బయటకు వెళ్లరాదని అన్నారు. అడవులు దగ్గరగా ఉన్న గ్రామాల్లో టార్చ్‌లైట్ల సహాయంతో పంట చేల కాపలాకు వెళ్లాలని సూచించారు. గతంలో కూడా తాడ్వాయి మండలం అడవుల్లోనే చాలా రోజులుగా తిరిగిందని తెలిపారు. పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్టు అధికారులు సూచిస్తున్నారు. పులి కనిపిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఎఫ్ఆర్‌వో సత్తయ్య ఆదేశాల మేరకు ఫారెస్టు అధికారులు సజన్ లాల్, రాంప్రసాద్,శ్రీనివాస్ మరొక పంది బీట్ అధికారులు, సెక్షన్ అధికారులు పులి కోసం సమీప గ్రామాల్లో తిరిగినట్లు తెలిపారు.

# హై స్కూల్ సమీపంలో ఉన్నటువంటి బెల్ట్ షాపులు పై చర్యలు తీసుకోవాలి

**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 12( ప్రభాతవార్త ).** పాఠశాలల్లో చుట్టుపక్కల ఉన్నటువంటి దుకాణములు మరియు బెల్ట్ షాపులు పై దృష్టి పెట్టాలని మండల కమిటీ విద్యాధికారికి(ఎంఈఓ)కి వినతిపత్రం అందజేత. భారత విద్యార్థి ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి రవితేజ మాట్లాడుతూ హైస్కూల్ ఏటూరునాగారం మండల కేంద్రంలో ఉన్నటువంటి పాఠశాల చుట్టూ షాపులు మరియు బెల్ట్ షాపులు ఉన్నాయి ఉండటం వల్ల విద్యార్థులు మద్యం సిగరెట్టుకు బానిస అవుతారని వారు అన్నారు అదేవిధంగా పేద మధ్యతరగతి విద్యార్థులు స్కూల్ టైం లో హాస్టల్ లో ఉన్న సమయంలో ఆ యొక్క షాప్ కు వెళ్లి మద్యం సిగరెట్ వంటి వ్యవస్థకు ఆకర్షితులు అవుతారని ముందు జాగ్రత్త వహిస్తూ వారు అన్నారు దీనిపై మండల విద్యాధికారికి వినతి పత్రం అందించడం జరిగింది దీనిపై చర్య తీసుకోవాలని వారు తెలియజేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోగిల బాలేశ్వర్, కుమ్మరి నర్సింగరావు, స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు ప్రారంభం

**మీసేవ లో...త్వరలో మరికొన్ని సర్వీసులు నూతనంగా రానున్నాయి.**

**ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలన్న ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.**

**ములుగు జిల్లా ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నూతనంగా రెవెన్యూ శాఖ నుండి 6 రకాల సర్వీసులు, అటవీ శాఖ నుండి 2 రకాల సర్వీసులు మరియు స్త్రీ శిశు సంక్షేమ,సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుండి ఒక సర్వీసులు నూతనంగా అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిన ఈ నూతన సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన సర్వీస్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.1. గ్యాప్ సర్టిఫికేట్ (రెవిన్యూ) 2.నేమ్ చేంజ్ అఫ్ సిటిజెన్ (రెవిన్యూ) 3.లోకల్ కాండిడేట్ సర్టిఫికేట్ (రెవిన్యూ) 4.మైనారిటీ సర్టిఫికేట్ (రెవిన్యూ) 5.సర్టిఫికేట్ పునః జారీ (ఆదాయం కులం) (రెవిన్యూ) 6. క్రీమీ లేయర్ నాన్‌క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (రెవిన్యూ) 7.సీనియర్ సిటిజెన్ మెయిన్టనేన్స్ మోనిటరింగ్ సిస్టం అప్లికేషను (జూదిదీ దిళీ) 8.వన్యప్రాణులచే చంపబడిన మానవ/పశువులకు పరిహారంనకు అప్లికేషను (ఫారెస్ట్) 9. సా మిల్ /టింబర్ డిపో ఫ్రెష్ రెన్యువల్ కు అప్లికేషను (ఫారెస్ట్) వంటివి అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాలను ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, టిజిటిఎస్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ మీసేవ కేంద్ర యజమానులకు నూతన సర్వీసులపై అవగాహన కల్పించారు.నూతన సర్వీస్ కి సంబంధించి ఎటువంటి పత్రాలు నమోదు చేయాలో తెలిపారు. ములుగు జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మీ సేవ సెంటర్ కి వచ్చిన ప్రతి సిటిజన్ కి నూతన సర్వీసుల గురించి అవగాహన కల్పించాలని మీసేవ ఆపరేటర్లని ఆదేశించారు. అలాగే ఎటువంటి తప్పులు లేకుండా అప్లికేషను పూరించాలని, ప్రతి ఒక్క మీసేవ సెంటర్లో సిటిజెన్ చార్టర్ , మీసేవ ఫ్లెక్సీస్, స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరకాస్తుదారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువగా తీసుకున్నట్లయితే చర్యలు తీసుకుంటామని మీసేవ కేంద్ర యజమానులను ఈ డిస్టిక్ మేనేజర్ దేవేందర్ హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివో ఏ ల జేఏసీ గా రుద్రమదేవి ను ఏకగ్రీవంగా ఎన్నిక

**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివోఏ ల జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ) నూతన కమిటీకి ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన రుద్రమదేవి ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు తేదీ 05/12/2024 రోజు నాడు వెంకటాపూర్ మండలానికి మండల అధ్యక్షురాలిగా మెజారిటీ బై మైనారిటీ ప్రకారము నియమించారు. మరియు మండల ప్రధాన కార్యదర్శి సంద రమేష్ కోశాధికారి త తైన బోయిన సరోజన ఉపాధ్యక్షురాలు హట్కారి సుజాత సహాయ కార్యదర్శి తరాల తిరుపతి మరియు నాగుల సత్యనారాయణ తడక రాజేశ్వరి రాజా లక్ష్మి జ్యోతి శిరీష సరళ స్వర్ణలత కుమార్ సాంబయ్య భద్రమ్మ మమత సుమలత రాణి విజయ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండ రుద్రమదేవి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గురువారం ఆ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య నెహ్రూ నాయక్ గారు వెల్లడించినారు. ఈ సందర్భంగా రుద్రమదేవి మాట్లాడుతూ జేఏసీగా ఏర్పడితే తమ హక్కులు సాధించుకోవచ్చుని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఐకెపి వివోఏ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ సమిష్టిగా కృషి చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అంతేకాకుండా నాకు సహకరించిన సంద రమేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మిగతా జిల్లాలోని ఐకెపి అనుబంధ సంఘాలు జేఏసీ తో కలిసి రావాలని కోరారు. తన నియామకానికి సహకరించిన వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. నా సొంత మండలం వెంకటాపూర్ మండలం నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదగడంలో సహకరించిన తన సొంత మండలం వీవోఏలకు, అధికారులకు, జిల్లాలోని వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా పరోక్షంగా ప్రత్యక్షంగా నన్ను వెన్నుండి నడిపించినటువంటి వ్యక్తులలో సంద రమేష్ మరియు మేడారం లలిత కి ప్రత్యేక కృతజ్ఞతలు అంతేకాకుండా నా నియామకాన్ని ప్రకటించిన వ్యవస్థాపక అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు

# టెన్త్ విద్యార్థులపట్ల ప్రత్యేకదృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



టెన్త్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్ని మండలాల ఎంఈఓలు, వసతి గృహాల వార్డెన్‌లు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూడైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14న జిల్లాలోని 66 విద్యాసంస్థల్లో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ముఖ్య అతిథిచే పాఠశాలల పర్యవేక్షణ, 12 నుంచి 12:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని, 12:30 నుంచి 1 వరకు డైట్ ప్లాన్ బ్యానర్, హ్యాండ్ బుక్ ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను సమన్వయంతో పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తోందని, ప్రణాళికాబద్దంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**- టెన్త్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత దిశగా కృషి చేయాలి..:**

విజయోస్తు కార్యక్రమంలో భాగంగా వచ్చే పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, స్టడీ అవర్స్‌లో అన్ని పాఠ్యాంశాలపై పూర్తిస్థాయిలో విద్యార్థులచే సాధన చేయించాలని, ప్రతిరోజూ స్లిప్ టెస్ట్ లను నిర్వహించాలని, ఏదైనా సబ్జెక్టులో బలహీనంగా ఉన్న విద్యార్థులపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గణితం, హిందీ ముఖ్యంగా తెలుగు సబ్జెక్టులలో వారు రాణించేందుకు అదనపు కృషి చేయాలని తెలిపారు., ఈనెల 31 వరకు పదవ తరగతి సిలబస్ ను పూర్తిచేయాలని, వసతి గృహాల్లోని వార్డెన్ లు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జనవరిలో పదవ తరగతి విద్యార్థులకు 50 శాతం సిలబస్ తో మాక్ టెస్ట్ నిర్వహిస్తామని, ఫిబ్రవరిలో వంద శాతం సిలబస్ తో మరో మాక్ టెస్ట్ ఉంటుందని పేర్కొన్నారు. 10జీపీఎ సాధించ గల విద్యార్థులు ఎంత మంది.. అనే అంశాలను పరిగణలోకి తీసుకొని అందుకు తగినట్లుగా ఎజెండాను రూపొందించుకొని క్రమబద్ధంగా షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.

**-కంప్లయింట్ బాక్స్‌లను ఏర్పాటుచేయాలి..:**

సోమవారం నుంచి జిల్లాలో మొత్తం 66 రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో కంప్లయింట్ బాక్స్ లను ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, వసతి గృహాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనుల నేపథ్యంలో ఈనెల 31లోగా మిగిలిన పాఠశాలల్లో గల పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాలికా సాధికారత క్లబ్ లలో గ్రీవెన్స్ బాక్స్ ఉండాలి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలికా సాధికారత క్లబ్ లను ఏర్పాటు చేయాలని, వాటిలో గ్రీవెన్స్ బాక్స్ ఉండాలని, పోలీసు, సంక్షేమం, లీగల్ సెల్, ఇద్దరు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కమిటీ ఉంటుందని, అందులో ఈ గ్రీవెన్స్ లో వచ్చే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, సంక్షేమ పాఠశాలల అధికారి విక్రమ్, ట్రైబల్, బీసీ, సంక్షేమ, మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహాల వార్డెన్లు, ఎంఈఓలు, హెడ్ మాస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిసైన్స్‌ఫేయిర్‌కు ఎంపికైన పెంబర్తి విద్యార్థిని సింధు

*జనగామ రూరల్, డిసెంబరు12 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి బాలవిద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పెంబర్తి ఉన్నత పాఠశాల నుండి 9వతరగతి విద్యార్థిని ఏ.సింధు ప్రదర్శించిన "నాచురల్ ఫార్మింగ్" అంశంపై జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డా. జి.నాగరాణి ఆధ్వర్యంలో గురువారం రోజు పాఠశాలలో అభినందన సభ ఏర్పాటుచేయగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సిహెచ్.రాధిక తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యయురాలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గైడ్ టీచర్ ఎ.ఉమాదేవి ని, రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థిని సింధు లకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈసందర్భంగా హెచ్ఎం నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో కూడా ప్రథమ స్థానం వచ్చి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, రాష్ట్రస్థాయి ప్రదర్శనకు కావలసిన ఆర్థిక సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు, ఆర్. వెంకటేశ్వర్లు, కె.హనుమంతరావు, బి.జ్యోతి, మృణాళిని, సుభాష్ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

*దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం సీఎం క్రీడల ముగింపు సమావేశం జరిగింది. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. కబడ్డీ పురుషుల విభాగంలో మొదటి బహుమతి చాపలబండ, రెండో బహుమతి వెంకటాపురం, కబడ్డిలో మహిళలు మొదటి బహుమతి మందపల్లి, రెండో బహుమతి చాపలబండ, కోకోలో గెలుపొందిన బాలురు మొదటి బహుమతి నాచినపల్లి రెండోబహుమతి చాపలబండ బాలికలు, మొదటి బహుమతి మందపల్లి, రెండో బహుమతి చాపలబండ, వాలిబాల్‌లో గెలుపొందిన పురుషులు నాచినపల్లి మొదటి బహుమతి, దుగ్గొండి రెండో బహుమతులు ప్రధానం చేశారు. ఎంపిడివో శ్రీధర్‌గౌడ్, ఎంఇవో వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సతీష్, ఫిజికల్ డైరెక్టర్లు రాందాస్, ఐలయ్య లింగన్న, వెంకన్న, పీఈటీలు లావణ్య, కవిత, రజిత, దేవేందర్, సతీష్ పాల్గొన్నారు.




# క్రీడలతో మానసికోల్లాసం

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*దేవరుప్పుల, డిసెంబరు12 ప్రభాతవార్త :*

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడలు చేపట్టారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి స్కూల్ లో గురువారం సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం పాటుపడుతుందన్నారు. క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయని తద్వారా క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మీ నారాయణ, ఎంఈవో కళావతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ,ఎస్సి, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డికొమురయ్య భవన ప్రారంభోత్సవాన్ని వియవంతం చేయాలి

*రఘునాథపల్లి, డిసెంబరు12 ప్రభాతవార్త :*



హైద్రాబాద్ లోని కోకాపేటలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జ్ఞాపకార్థం నిర్మించిన కురుమ సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కురుమ సంఘం జిల్లా నాయకులు పేర్న రవి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కురుమ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో రవి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 14న ప్రారంభించనున్న కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామాల కురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి కురుమల సత్తా చాటాలని ఆయన కోరారు. అంతకుముందు నూతన భవనం ప్రారంభోత్సవంకు సంబంధించిన పోస్టర్‌ను పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో కురుమ సంఘం జిల్లా నాయకులు గొరిగే రవి, దేవరయాకన్న, మాలయాకన్న, గొరిగి భాస్కర్, బర్మా సత్తయ్య, చేవెల్లి వెంకన్న, కామెడీ రాజు, గవ్వల భరత్, మరాటి శ్రీను, కామెడీ బిక్షపతి , బడితే శ్రీనివాస్, బీరయ్య, మల్లయ్య, మహేందర్, మల్లయ్య, అనిల్, బక్కయ్య పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

*నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

అన్ని గ్రామాలలో మౌళిక వసతులు కల్పించడమే ప్రజాప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పంతులుపల్లె గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విడుదల చేసిన ఎస్‌డీఎఫ్ నిధుల నుండి మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను తిరుపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి గ్రామంలో పక్కారోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళుతున్నారని ఆయన గుర్తు చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశానుసారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, నాయకులు జిల్లా మునేందర్, ఉపేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి ఏడాకుల రవి, మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, కక్కెర్ల అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

*డిసెంబర్ 12, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:*



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు

*భీమదేవరపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త:*




మండల స్థాయి సీఎం కప్ క్రీడల విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ప్రధానం చేశారు. గురువారం రోజున భీమదేవరపల్లి మండల కేంద్రంలోని పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన క్రీడల లో విజేతలుగా గెలుపొందిన జట్ల వివరాలు కబడ్డీలోప్రథమ స్థానంలో గట్ల నర్సింగాపూర్ బాలుర జట్టు భీమదేవరపల్లి బాలికల జట్టు ద్వితీయ స్థానంలో కొత్తకొండ బాలుర జట్టు కొత్తపల్లి బాలికల జట్టు ఖోఖో పోటీలో ప్రథమ స్థానంలో కొప్పూర్ బాలుర జట్టు బాలికల జట్టు వంగర గురుకులం జట్టు ద్వితీయ స్థానంలో సాయి నగర్ కొత్త పల్లి బాలుర జట్టు ఎర్రబెల్లి బాలికల జట్టు వాలీబాల్ క్రీడలో ప్రథమ స్థానంలో ముల్కనూర్ బాలుర జట్టు భీమదేవరపల్లి బాలికల జట్టు ద్వితీయ స్థానంలో రత్నగిరి బాలుర జట్టు కొత్తకొండ బాలికల జట్టు విజేతలుగా నిలిచారు. మండల స్పెషల్ ఆఫీసర్ తో పాటు ఎంపీడీవో వీరేశంఎమ్మార్వో ప్రవీణ్ మండల విద్యాధికారి సునీత రాణి ముల్కనూర్ ఎస్సై సాయి బాబు ప్రజా ప్రతినిధులు అయినా కొలుగూరి రాజు చిట్టెంపల్లి ఐలయ్య పీఈటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసానికి అట్రాసిటీ కేసు

**భీమదేవరపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ప్రభుత్వానికి కోరారు. గురువారం రోజున విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందరివాడు



అయ్యాడని రాజ్యాంగ ప్రకారమే భారత దేశ పరిపాలన జరుగుతుందని కొనియాడారు. దేశ వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత విగ్రహాలను ఏర్పాటు చేయగా మహారాష్ట్రలో దుండగులు విగ్రహాన్ని ధ్వంసం చేసినందుకు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఖండే సుధాకర్ గడ్డం కుమారస్వామి వేముల జగదీష్ ఖండేరాజు ఆలూరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# విద్యా సంస్థల్లో ర్యాగింగ్ ను నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

**విద్యార్థుల హాజరు డ్రాప్ ఔట్ లేకుండా చూడాలి..**



**డిసెంబర్ 12, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :** వరంగల్ జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల హాజరు, మానసిక స్థైర్యం, తదితర అంశాలను కళాశాల యాజమాన్యాలు నిరంతరం సమీక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అన్ని కళాశాలల్లో ఆంటీడ్రగ్ కమిటీలు, టెలీమానస్, పరీక్ష ఫీజుల చెల్లింపు, అడ్మిషన్లు, డ్రాపవుట్ విద్యార్థుల హాజరు మెరుగు పర్చుకోవడం పై చర్యలు, పేరెంట్స్ కమిటీ మీటింగ్ తదితర అంశాలపై నివేదికలు సేకరించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సెల్ ఫోన్లకు బానిసలై పోతున్నారని చదువుమీద, కుటుంబ బాధ్యతలపట్ల తల్లిదండ్రుల పట్ల నిరంతరం వారితో మాట్లాడి అన్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో అధ్యా పకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలను సాధించాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు తో పాటు, వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ర్యాగింగ్ అనేది పరిచయం పెంచుకునే లా ఉండాలి విద్యార్థులకు మద్దతుగా భావించే గౌరవం, సానుభూతి, కలుపుకుని పోయే స్వభావ సంస్కృతిని ప్రతి బింబించేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి అధికారులు, మమునూర్ ఏసీపీ తిరుపతి, డిఆర్వో విజయ లక్ష్మి, ఆర్.అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, డీయంహెచ్ ఓ సాంబ శివరావు, జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్ దాస్ ,ప్రభుత్వరంగ కళాశాలల రీజినల్ కోఆర్డినేటర్లు, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీతోపాటు కాలం చెల్లిన బేకరి ఉత్పత్తుల పై టాస్క్‌ఫోర్స్ కొరడా

**92,301/ విలువ గల ఉత్పత్తులు స్వాధీనం**

**ఇన్స్పెక్టర్ జి. బాబులాల్**



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్** కార్పొరేషన్ గ్రేటర్ వరంగల్ నగరంలో ఆహార ఉత్పత్తులలో కాలం చెల్లిన సరుకుల తోపాటు కల్తీ మహమ్మారి రోజు రోజుకు చాప కింద నీరులా పెరిగిపోతోంది. వరంగల్ లక్ష్మీపురం బొడ్రాయి సమీపంలోని వినాయక క్వాలిటీ ఎంటర్ ప్రైజెస్ బేకరి ఉత్పత్తుల దుకాణం లో కాలం చెల్లిన బేకరీ పదార్థాలు, పాడైపోయిన ఉత్పత్తులను దాదాపు 25 రకాలు సుమారు 92,301/ విలువ గల బేకరి ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ ఆధ్వర్యం లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జి బాబులాల్ నేతృత్వంలో సిబ్బంది తో కలిసి వరంగల్ నగరంలోని లక్ష్మిపురం బొడ్రాయి సమీపం లో నడుపుతున్న వినాయక క్వాలిటీ ఎంటర్ ప్రైజెస్ బేకరి ప్రొడక్ట్ దుకాణం లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి సంయుక్తం గా దాడి చేసి అమ్ముకానికి సిద్ధంగా ఉన్న కాలం చెల్లి పాడైపోయిన బేకరీ పదార్థాలు సుమారుగా 92,301/ రూపాయల విలువ గల 25 రకాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని యజమాని (నిందితుడు) వనం శ్రీనాథ్ తండ్రి పేరు హరినాథ్ బాబు, వయసు 46, కులం వైశ్య, నివాసం 10133, లక్ష్మీపురం గిర్మాజీపేట చెందిన ఇతనిని విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కు అప్పగించడం జరిగింది.వ్యాపారస్తులకు పోలీస్ వారి హెచ్చరి క ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా,కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించిన, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రముఖ బ్రాండ్‌లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచామని గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జీ బాబులాల్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల ముగింపు వేడుకలు విజేతలకు బహుమతులు అందించిన డిప్యూటీ కమిషనర్



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్** కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం వరంగల్ లోని ఓ సిటీ స్టేడియంలో ముగిసినట్లు క్రీడల నిర్వహణ బాధ్యులు కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లా పరిధి లో సీఎం కప్ నిర్వహణలో భాగంగా అర్బన్ లెవెల్ స్థాయిలో వరంగల్ ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించి క్రీడా పోటీలను మూడు రోజులపాటు కబడ్డీ ఖోఖో వాలీ బాల్ ఫుట్ బాల్ తో పాటు ఆరు క్రీడాంశాలు అదే విధం గా అథ్లెటిక్స్ లో కూడా పోటీలను విజయవంతం గా నిర్వహించడం జరిగిందని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటడం తో పాటు చక్కని ప్రదర్శనలు ఇచ్చారని క్రీడల్లో గెలుపు ఓటము లు సహజంగా స్వీకరించాలని మండల స్థాయి లో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి లో కూడా ఇదే తరహా ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఏం హెచ్ ఓ డా. రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గంఈ నెల 14న జాతీయ మెగాలోక్ అదాలత్

**లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ కిషోర్ ఝా**



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్** కార్పొరేషన్ నగరంలో ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని రాజీయే రాజ మార్గమని అన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పద్ద దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*లింగాలఘణపురం, డిసెంబరు12 ప్రభాతవార్త :* పేదలకు వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, దీని ఫలితంగా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం లింగాలగణపురం మండలానికి మంజూరైన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్‌సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా రోగులకు అవసరమయ్యే ఔషధాలు, ప్రత్యేకించి మహిళల, పురుషుల వార్డులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వందపడకల ఆసుపత్రిని నిర్మించుకోబో తున్నామని తెలియజేశారు. ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, త్వరలోనే మరో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, తహసిల్దార్ రవీందర్, ఇతర వైద్య అధికారులు, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

*లింగాలఘణపురం, డిసెంబరు12 ప్రభాతవార్త :*



లింగాలఘనపురం మండలంలోని బండ్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం తేమశాతం, కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీచేసి సంబంధిత వివరాలపై ఆరా తీశారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో రైతుల ధాన్యం కొనుగోలు వివరాలను సరైన విధంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి

*జనగామ టౌన్, డిసెంబరు12 ప్రభాతవార్త :* జనవిజ్ఞాన వేదిక ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మూడంచెల పరీక్షలు పాఠశాలస్థాయి, మండలస్థాయి, జిల్లా స్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు తెలిపారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొదించవచ్చని, జనగామ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నాలుగు పాఠశాలలు ఆంగ్ల మాధ్యమం ప్రైవేటు పాఠశాల విభాగంలో ఏకశిలా పబ్లిక్ స్కూల్ జనగామ, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ లింగాల ఘనపూర్, ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడునూతుల, ప్రభుత్వ తెలుగు మాధ్యమం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలఘనపూర్ ఆయా విభాగాల్లో ప్రథమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు అదిలాబాదు జిల్లాలో రాష్ట్రస్థాయిలో ఈనెల 14,15,16 తేదీలలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష లో పాల్గొని రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతోజు ఉమాదేవి, జిల్లా కోశాధికారి మాసాన్పల్లి లక్ష్మణ్ జి, జిల్లా ఉపాధ్యక్షులు కేఎల్ మర్రెడ్డి, పెచ్చెట్టి చంద్రశేఖర రావు, బండోజు శ్రీనివాస చారి, గుండె కనకయ్య పాల్గొన్నారు.

## విరాళం అందచేసిన నరేష్‌కుమార్-కళ్యాణి దంపతులు

*బచ్చన్నపేట, డిసెంబరు12 ప్రభాతవార్త :*



నారాయణపూర్ గ్రామంలో శ్రీ శివపంచాయతన, శ్రీ సీతరమంజనేయ, నవగ్రహ, ధ్వజ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి నారాయణపూర్ గ్రామానికి చెందిన నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్‌కుమార్-కళ్యాణి దంపతులు పూజా కార్యక్రమనికి హాజరై 11,116/ రూపాయలు విరాళాలు గుడి భజన మండలి సభ్యులకు అందచేశారు. అనంతరం గుడి నిర్మాణానికి మొదటి నుండి అన్ని తానై సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి, గుడి పాలక మండలి సభ్యులకు భజన మండలి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చోరీకేసులో వ్యక్తి అరెస్టు

*రఘునాథపల్లి, డిసెంబరు12 ప్రభాతవార్త :*



చోరీ కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డి.నరేష్ యాదవ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలకేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయాల చైర్మన్ మారజోడు రాంబాబు ఇంట్లో గత నెల18న చోరీ జరిగింది. దీంతో రాంబాబు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని వెంకటయ్య పాలెం టోల్ గేటు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇదే కేసులో నిందితుడుగా ఉన్న నల్గొండ జిల్లా, మండలం కేతపల్లి, గ్రామం కొత్తపేటకు చెందిన ఊర లింగయ్య అనుమానస్పదంగా కనిపించాడు. దీంతో పోలీసులు ఆరా తీయగా రాంబాబు ఇంట్లో జరిగిన చోరీలో ఉన్నట్లు చెప్పడంతో అతని వద్ద నుండి రూ.25వందలు నగదు, పల్సర్‌బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా చేయాలి

**-డిప్యూటీ సీఈవో సరిత**

*బచ్చన్నపేట, డిసెంబరు12 ప్రభాతవార్త :* జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని డిప్యూటీ సీఈవో సరిత అన్నారు. గురువారం ఆమె బచ్చన్నపేటలో నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఇంటికి సిబ్బంది వెల్లాలన్నారు. ఇంటికి సంబందించి మూడు ఫోటోలు, ఇంటి స్థలం ఎంత ఉంది, ఇంటి యజమాని ఫోటో, ప్రాపర్టీ కింద ఇంటి పన్ను చెల్లించి రశీదు పొందాలన్నారు. ఆ రశీదును అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఇందుకు గాను గ్రామ ప్రజలు సిబ్బందికి సహకారం అందించాలన్నారు. రేకులు, స్లాబ్, పెంకుటిల్లు ఏఇళ్లయితే ఆ ఇళ్ల వివరాలను నింపాలన్నారు. ప్రతీ రోజు 50 వరకు ఇండ్లు సర్వే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారీ, సిబ్బంది ఆశోక్, మురళీ, పంచాయతీ కార్యదర్శులు రేవతిగౌడ్, కవిత, రుబీనా, రూపాచైతన్య, భాను, ప్రశాంత్‌అఆచార్యా, మధు, కరుణాకర్, అనిల్‌రాజ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన నిహారిక


*జనగామ టౌన్, డిసెంబరు12 ప్రభాతవార్త :*



ఈ నెల 22వ తేదీ నుండి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరుగనున్న జాతీయస్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్‌లో ఆడేందుకు జనగామ పట్టణంలోని సాన్‌మారియా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తాటి నిహారిక ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు. రెండు రోజుల క్రితం కరీంనగర్‌లో జరిగిన నెట్ బాల్ టోర్నమెంట్స్‌లో తాటి నిహారికను తెలంగాణ రాష్ట్ర టీం తరుపున అండర్ 14విభాగంలో ఆడేందుకు ఎంపిక చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి తాటి నిహారికకు ఈ అవకాశం రావడంపట్ల సాన్ మారియా స్కూల్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి గారితో పాటు అధ్యాపక బృందం తోటి విద్యార్థులు అభినందనలు తెలియచేశారు. ఇటీవల నిర్మల్ లో జరిగిన నెట్ బాల్ టోర్నమెంట్లో వీరి టీం తృతీయ స్థానం పొందిన విషయం తెలిసిందే. నిహారిక తెలంగాణ రాష్ట్ర టీమ్‌కు ఎంపికై జాతీయ స్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్‌లో ఆడబోతున్న సందర్భంగా నెట్ బాల్ జనగామ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రామస్వామి, కార్యదర్శి వెంకటేశ్వర్లు నిహారికకు అభినందనలు తెలిపారు.

## గాదె రమేష్‌కు నివాళులర్పించిన మార్కెట్ పాలకవర్గం

*రఘునాథపల్లి, డిసెంబరు12 ప్రభాతవార్త :* రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె రమేష్ మృతి చెందిన విషయం విధితమే. గురువారం మార్కెట్ డైరెక్టర్ రమేష్ దశదినకర్మలో జనగామ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం అధికారులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోళ్ల రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బట్రెడ్డి శ్రీలత రెడ్డి, నామాల శ్రీనివాస్, తొటకూరి రమేష్ యాదవ్, బొట్ల నర్సింగరావు, బంధ కుమార్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు, శేఖర్, రాజు పాల్గొన్నారు.



# వరి కొయ్యలను తగలబెట్టకండి

**-రైతులకు వ్యవసాయ శాఖ సూచన**

నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరిపంట కోతలు పూర్తి కావస్తున్నందున రైతులు రబి పంటను సాగుచేసుందుకు సిద్ధమవుతున్న క్రమంలో వరికోసిన అనంతరం వరి కొయ్యలను దగ్ధం చేయకూడదని వ్యవసాయ శాఖ అధికారులు డివిజన్‌లోని రైతంగానికి సూచనలు చేస్తున్నారు. వరి కొయ్యలు దగ్ధం చేయడం వల్ల వచ్చే లాభనష్టాలను స్థానిక ఏఈవో మెండు అశోక్‌కు వివరించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల పొలంలో చేరిన కీటకాలు వ్యాదికారక సూక్ష్మజీవులను నశింపచేయవచ్చునని రైతులు అభిప్రాయ పడుతున్నారని, కానీ ఇదిసరైన పద్ధతి కాదని కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడటమే కాకుండా భూసారాన్ని వృద్ధి చేసేందుకు ఉపయోగపడే పదార్థాలు నశించిపోతాయన్నారు. ఈ కొయ్యలను భూమిలో కలియదున్నితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కొయ్యలను తగలబెట్టడం వలన వచ్చే నష్టాలు ప్రతి రైతు వరికోతకు యంత్రాలు ఉపయోగిస్తున్నారని ఈ వరికోత యంత్రాలు మొక్క మొదలు భాగాన కాకుండా 30 సెంటీమీటర్ల ఎత్తులో కొయ్యడం వలన 50 శాతం గడ్డి కొయ్యల రూపంలో పంట అవశేశాలుగా మిగిలిపోతాయి. ఈ విధంగా





ఎకరాకు రెండు టన్నుల మిగిలి గడ్డి వ్యర్థాలు అయిపోతాయి. పర్యావరణ పెను మార్పులు సంభవిస్తాయి. సాదారణంగా ఒక టన్ను వ్యర్థాలను మండిస్తే 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్‌తో పాటు 1400 కిలోల కార్బన్‌డైయాక్సడ్ గాలిలోకి విడుదల అవుతుందన్నారు. ఇవేకాకుండా సూక్ష్మదూలి కనాలు, బూడిద గాలిలో కలియడం వలన వాయుకాలుష్యం పెరగడంతో పాటు భూసారం క్షీణించి సూక్ష్మజీవుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. నెలపొరల్లో తేమశాతం ఆవిరై దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు. కొయ్యలను భూమిలో కలియ దున్నితే ప్రతి టన్ను వరిగడ్డి పెరగడానికి భూమినుంచి 6.2 కిలోల నత్రజని 1.1 కిలో బాస్వరం, 18.9 కిలోల పొటాష్, కొద్దిమోతాదులో సూక్ష్మపోషకాలను తీసుకుంటుంది. కొయ్యలను భూమిలో కలియదున్నడం వలన ఈ పోషకాలన్ని తిరిగి నేలలో చేరుతాయి. అదేవిధంగా కంపోస్టు పద్ధతి ద్వారా సేంద్రీయ ఎరువును తయారు చేసుకోవచ్చున్నారు. వరిని కోసిన వెంటనే మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నడం వలన వరికొయ్యలు మట్టితో కప్పబడి కుల్లిపోయే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఇలా చేయడం వల్ల నేలలో పగుల్లు రావడం తేమ ఆవిరి కాకుండా వర్షపు నీరు నేలలోకి ఇంకిపోయి నేలకోతను అరికట్టవచ్చున్నారు. నాట్లు వేయడానికి ముందు దమ్ము చేసేటప్పుడు ఎకరాకు 50 కిలోల సూపర్ పాస్పేట్ వేయడం వల్ల కొయ్యలు తొందరగా కుల్లి సేంద్రీయ పదార్థాలుగా మారుతాయి. దీంతో దిగుబడి 5 నుంచి పది శాతం పెరుగుతుందన్నారు. అదేవిధంగా భూమి వేడక్కడానికి ప్రధాన కారణమైన కార్బన్‌డైయాక్సైడ్ సాంద్రత తగ్గి నేలలో కర్బన శాతం పెరిగి వ్యవసాయ వ్యర్థాలను తిరిగి నెలకే పరిమితం చేయడం వలన లాభాలు ఉంటాయి కాబట్టి రైతులు వరికొయ్యలను దగ్ధం చేయకూడదని తెలిపారు.

## సీఎం కప్ విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

**-నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి**

నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండల స్థాయి సీఎం కప్ విజేతలకు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్‌రెడ్డి సర్టిఫికెట్లు అందించారు. స్థానిక విద్యోదయ హైస్కూల్ ఎంపిడివో ఆధ్వర్యంలో నిర్వహించిన టువంటి ముఖ్యమంత్రి కప్ పోటీలలో ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కే.అనురాధ, మండల రెవిన్యూ అధికారి రాజ్‌కుమార్, మండల పరిషత్ డెవలప్ ఆఫీసర్ వీ.ప్రవీణ్‌కుమార్, విద్యోదయ హైస్కూల్, కరస్పాండెంట్ చల్ల నాగార్జునరెడ్డి, పిఈటీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నూతన దంపతులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మనుశ్రీ-ప్రణీతరెడ్డిల వివాహ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఈ పెల్లి వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది నూతన వధూవరులను నిండు మనసుతో అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాల్నే వెంకన్న, యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ జడ్పికోఆప్షన్ ఎండి రఫి, మొగిళి కేశవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, పర్ష రవి, కిరణ్, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సోమ రాజన్న త్యాగ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం

**-ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేతల్లో ఒకరైన సోమ రాజన్న త్యాగాలను, పోరాటాలను ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను నిర్మించడమే ఆ మహానుభావుడికి అర్పించే నిజమైన నివాళులు అని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గురువారం నర్సంపేట ఓంకార్ భవన్‌లో కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన సోమ రాజన్న 10వ వర్థంతి సభ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో జన్మించిన రాజన్న పీడిత ప్రజల పక్షాన గొంతు కలిపి అనేక దాడులు దౌర్జన్యాలు, నిర్బంధాన్ని, జైలు జీవితాన్ని ఎదుర్కొని పోరాడిన కష్టజీవుల కడలి తరంగం



అని అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో అమరజీవి మద్దికాయల ఓంకార్‌తో కలిసి రైతు, కూలీలను ఏకం చేసి భూస్వామ్య, జమీందారీ వ్యవస్థపై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించారు అని, సుమారు లక్ష ఎకరాల భూస్వాముల భూములను, పంచరాయి, పోరంబోకు, ప్రభుత్వ మిగులు భూములు ప్రజల పరం చేసారని అన్నారు. దీనితో కక్ష కట్టిన భూస్వామ్య, నరహంతక గుండాలు రాజన్నపై ఐదు సార్లు హత్యా ప్రయత్నం చేశారు అని చివరగా ములుగు రామచంద్రపురంలో సమావేశంలో ఉండగా నాడు సాయుధ ముఠా రాజన్నను హత్య చేయడానికి వచ్చి జరిపిన కాల్పుల్లో మహ్మద్ సర్వర్ హత్య చేయబడగా మరో ముగ్గురు కార్యకర్తలు తీవ్ర గాయాలతో బయటపడ్డారని అన్నారు. ప్రజల కోసమే జీవితాన్ని అంకితం ఇచ్చిన నాయకుడు సోమ రాజన్న అని రానున్న కాలంలో రాజన్న దారిలోనే ప్రజా ఉద్యమాలు ఉదృతంగా నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా నాయకులు సింగతి మల్లిఖార్జున్, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, కొప్పుల సమ్మక్క, కేశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఎంపిడివో కార్యాలయం ముందు దళిత సంఘాల నిరసన

నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



కార్యాలయానికి అవసరం నిమిత్తం వచ్చిన వ్యక్తులకు జవాబుదారితనంగా సమాదానం చెప్పాలిన మండల పంచాయతీ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గురువారం ఎంపిడివో కార్యాలయం ముందు దళితసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత సంఘాల నాయకులు బొట్ల నరేష్ బట్టుసాంబయ్య, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు జన్ను జయరావులు మాట్లాడుతూ 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కారోబార్ వ్యవస్థను రద్దు చేసిన అప్పటి ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వ్యక్తులను మల్టీపర్పస్ వర్కర్లుగా ఏకరూప దుస్తూలు ధరించి విధులు నిర్వర్తించే విధంగా చట్టం చేసిందని వారు గుర్తు చేశారు. ఇప్పటికి గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లలో బేదాభిప్రాయంగా వ్యవహరించే విషయాన్ని మండల పంచాయతీ అధికారికి వివరించేందుకు ఎంపిడివో కార్యాలయానికి తాము వెళ్లామని ఈ సమస్యను వివరిస్తుండగా మండల పంచాయతీ అధికారి రవి జవాబుదారితనంగా వ్యవహరించకుండా దాటవేసే దోరణితో నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోవడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నిరసిస్తూ ఎంపిడివో కార్యాలయం ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. దళిత సంఘాల నాయకులను చిన్నచూపు చూసిన ఎంపివోపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మరోపక్క 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయకపోవడం బాదాకరమని మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న దళితబిడ్డలను చిన్నచూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ వర్కర్లు ఏ కమ్యూనిటికి చెందినప్పటికి సమానంగా పనిచేసేవిధంగా ప్రభుత్వం చూడాలని వారు డిమాండ్ చేశారు. వీరివెంట వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, కేలో సుమన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులం ఉపాధ్యాయుడు జగదీశ్వర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషాద వార్త విన్న సిద్దార్థ పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భాంతిని వ్యక్తం చేశారు. తమవంతు సహాయంగా ఉపాధ్యాయుడి కుటుంబానికి యాబైఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ పూర్వ ప్రధానోపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, గణేష్, సదానందం, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు కార్తిక్, అంజన్, డా.మౌనిక, శ్రీకాంత్, అల్తాఫ్, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.



## గణప సముద్రం సరస్సు ఆయకట్టు తైబందీ ఖరారు

### మొత్తం 1350 ఎకరాలకు నీటి విడుదలకు తీర్మానం

### రైతుల సమావేశంలో ఐబి అధికారుల వెల్లడి

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం సరస్సు ఆయకట్టుకు 2024, 25 రబీ వరి పంట సాగు కోసం తైబందీ ఖరారు చేశారు. గురువారం మండల కేంద్రంలో ఐబి ఈ ఈ బస ప్రసాద్ గౌడ్ ఆదేశాలతో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి సమక్షంలో ఐబి అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. అందరి ఆమోదంతో ఊటు కాల్వ కోటకాల్వ క్రింద 400 ఎకరాలకు, మత్తడి కాల్వకు 550 ఎకరాలకు, కొత్త కాల్వ, చుట్టుకాల్వకు 400 ఎకరాలకు తైబందీ ఖరారు చేశారు. ప్రస్తుతం గణప సముద్రం సరస్సులో నీటిమట్టం 26.8 అడుగులు ఉండగా అందుకు అనుగుణంగా టైబంది ఖరారు చేసినట్లు ఐబీ ఏఈఈ సమ్మరావు తెలిపారు. ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు ప్రారంభం

### త్వరలో మరికొన్ని సర్వీసులు మీ సేవాలో

### ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలి

### ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

కొత్తగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి 6 రకాల సర్వీసులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి 2 రకాల సర్వీసులు మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుండి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయని ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. గ్యాప్ సర్టిఫికేట్ (రెవిన్యూ), నేమ్ చేంజ్ అఫ్ సిటిజెన్ (రెవిన్యూ), లోకల్ కాండిడేట్ సర్టిఫికేట్ (రెవిన్యూ), మైనారిటీ సర్టిఫికేట్ (రెవిన్యూ), సర్టిఫికేట్ పునః జారీ (ఆదాయం కులం) (రెవిన్యూ), ( క్రీ వీ ) లేయర్ నాన్క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (రెవిన్యూ), సీనియర్ సిటిజెన్ మెయిన్టనేన్సు మోనిటరింగ్ సిస్టం అప్లికేషను (డబ్ల్యూ సిడి అండ్ సీఎస్ ) , వన్యప్రాణులచే చంపబడిన మానవ/పశువులకు పరిహారంనకు అప్లికేషను (ఫారెస్ట్), సమ్మిల్ /టింబర్ డిపో ఫ్రెష్ రెన్యువల్ కు అప్లికేషను (ఫారెస్ట్) సర్వీసులని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మీ సేవా సెంటర్ కి వచ్చిన ప్రతి సిటిజన్ కి నూతన సర్వీసుల గురించి అవగాహన కల్పించాలని మీ సేవా ఆపరేటర్ లని ఆదేశించారు. ఎలాంటి తప్పులు లేకుండా అప్లికేషను చేయాలని, ప్రతి ఒక్క మీసేవా సెంటర్లో సిటిజెన్ చార్టర్ , మీసేవ ఫ్లెక్సీస్, స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరకాస్తుదారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువగా తీసుకున్నట్లయితే చర్యలు తీసుకుంటామని మీసేవా కేంద్రాల యజమానులను హెచ్చరించారు.

## పిఎసిఎస్‌ల ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో కామన్ పర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామనీ. ఈ కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రస్తుతం 27 రకాల సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలనీ జిల్లా సహకార అధికారి వ్యాఖ్యానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి మీటింగ్ హాలు లో పిఎసిఎస్. కార్యదర్శులకు, సహకార సంఘాల సిబ్బందికి ఇట్టి కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు, మరియు నిర్వహణకై జిల్లా సహకార అధికారి ఎం. వాఖ్యానాయక్ ఆధ్వర్యంలో సిఎస్సి జిల్లా మేనేజరు మాధురి శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు పి.రాజు, సి. నాగనారాయణ ఏరియా అధికారులు పి శ్రవణ్ రెడ్డి, లీ రిలీఫ్ రెడ్డి మరియు ఎల్లయ్య పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకే సీఎం కప్ క్రీడలు

### క్రీడాకారులకు యూనిఫాం పంపిణీ

### హర్షం వ్యక్తం చేసిన క్రీడాకారులు

*చిట్యాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



విద్యార్థుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకే మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న సీఎం కప్పు క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీలకు తన సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని ఫైనల్ క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, రాష్ట్రస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, ధబ్బేట అనిల్, గంగాధరి రవీందర్, చిలుముల రాజమోళి, పూర్ణ చందర్రావు, వేణు, లటికే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్ల వద్ద మధ్య దళారీల వ్యవస్థను అరికట్టాలి

### సీసీఐ కొనుగోళ్ల కనుసన్నల్లోనే మధ్య దళారీ వ్యవస్థ

### మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం

*చిట్యాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



పత్తి కొనుగోళ్ల వద్ద మధ్య జలారిల వ్యవస్థను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జిన్నింగ్ మిల్లులలోకి మధ్య దళారులు ప్రవేశించిన ప్పటికీ అరికట్టాల్సిన మార్కెట్ అధికారులు, సిసిఐ అధికారులు, యాజమాన్యం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. అధికారుల కనుసన్నల్లోనే మధ్య దళారీ వ్యవస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని రైతులు ఆరోపణలు గుర్తిస్తున్నారు. మార్కెట్ వద్దకు వచ్చే పత్తి లోళ్లను తొలుత సీసీఐ అధికారులు తేమ శాతాన్ని పరీక్షిస్తారు. తేమ శాతం అధికంగా ఉన్న వాహనాల్లోని పత్తిని తిరస్కరిస్తారు. ఇక్కడ సిసిఐ అధికారులతో మధ్య దళారులు కుమ్మక్కై సీసీఐ అధికారులు తిరస్కరించిన పత్తిలోళ్ళను తక్కువ ధరకు కుదుర్చుకొని తిరిగి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అక్కడే విక్రయిస్తారు . ఆరుకాలం కష్టపడి రైతులు ఉత్పత్తి చేసిన పత్తి చివరికి మధ్య దళారుల చేతి నుండి తక్కువ ధరకు విక్రయించడం విమర్శలకు తావిస్తోంది. జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం , సీసీఐ, మార్కెట్ అధికారుల తో మధ్య దళారులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడుతున్నారు. సీసీఐ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి రైతుల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని మండిపడుతున్నారు. గతంలో గ్రామాల్లో చిల్లర కంటాల ద్వారా పత్తి కొనుగోలు చేపట్టిన మధ్య దళారులు సుమారు 20 మంది ఏకంగా జిమ్మింగ్ మిల్లుల వద్దకు చేరుకుని పత్తి కొనుగోలు చేసి రైతులను నిలువెల్లా దోపిడి చేస్తున్నారు. అదే రైతుల పట్టా భూముల పేర డబ్బులు వేసి కమిషన్లు లాక్కుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, జిన్నింగ్ మిల్లుల వద్ద జరుగుతున్న మధ్య దళారీల అవినీతి అక్రమాలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు

*దేవరుప్పుల, డిసెంబరు12 ప్రభాతవార్త :*

అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని అప్పి రెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బాశిపల్లి దేవయ్య మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అసహనంతో ఉన్నారని ఆ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల నాయకులు బస్వమల్లేష్, ఏల సోమసుందర్ తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ సమస్యలపై పోస్టర్ విడుదల

*కోల్ బెల్ట్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే వన్ ఇంక్లైన్ గనిలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మన పెండింగ్ సమస్యలపై పరిష్కరించాలని కోరుతూ చేసే ఆందోళనలపై పోస్టర్ను విడుదల చేయడం జరిగినది. ఇందులో ముఖ్యంగా సింగరేణి కార్మికులకు ఎవరి క్వార్టర్ను వారికే కేటాయించాలని లేదా 250 గజాల స్థలమును ఇవ్వాలని, అలవెన్స్ లపై ఐటి మాఫీ చేయాలని, మారుపేరులను సవరింపు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొనాలని బ్రాంచ్ కార్యదర్శి కంపెటి రాజయ్య కోరారు. కార్మికులందరూ సంతకాలు చేసిన వాటిని సంస్థ సీఅండ్ ఎండీ మరియు ముఖ్యమంత్రికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు ఘనంగా నిర్వహణ

*కోల్ బెల్ట్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8 ఇన్క్లైన్‌లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు ఉత్సాహ భరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని బి. సైదులు, జనరల్ మేనేజర్ (పర్యావరణం), భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎ. రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని స్పష్టం చేస్తూ, ఉద్యోగులకు భద్రతా ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఉద్యోగులు భద్రతా నియమాలను అనుసరించడంలో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్దేశించారు. కార్యక్రమంలో భాగంగా, కమిటీ సభ్యులు వివిధ భద్రతా ప్రాంతాలను సందర్శించి చెక్‌లిస్ట్ ప్రకారం తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రాంతాలలో భద్రతా ప్రమాణాలు పాటించడం మరియు భవిష్యత్తులో మరింత మెరుగ్గా అమలు చేయడం కోసం మార్గదర్శకాలను అందజేశారు. అంతేకాక, ట్రేడ్ టెస్ట్‌లలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేసి, వారి నైపుణ్యాలను అభినందించారు. ఈ బహుమతులు ఉద్యోగులలో మరింత ఉత్సాహాన్ని కలిగించాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాల అమలు ద్వారా ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు.

## మోడల్ స్కూల్‌లను విద్యాశాఖలో విలీనం చేయాలి

*చిట్యాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త:*



మోడల్ స్కూల్ లను విద్యాశాఖలో విలీనం చేయాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గురువారం మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు . 010 పద్దు ద్వారా తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ మేకల రమేష్, ఉపాధ్యాయులు నీలం రవీందర్, ధనలక్ష్మి, వాసాల వెంకటేశ్వర్లు, సమీరా, వాణి, ఆయేషా, జోష్ణ, శివ, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి

బయ్యారం,డిసెంబర్12,(ప్రభాతవార్త): బయ్యారం మండలంలోని ఉప్పలపాడు గ్రామశివారు ప్రాంతంలో బుధవారం రాత్రి బైక్ మెకానిక్ ఆనంద్ ఉప్పలపాడు గ్రామంలో బైక్ మెకానిక్ వర్క్ చేసి తిరిగి మహబూబాబాద్‌కు వెళ్తున్న క్రమంలో తన ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో సైడ్ కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో తీవ్ర గాయాలు కాగా అటుగా వెళ్తున్న బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆగి 40నిమిషాల పాటు అక్కడే ఉండి క్షతగాత్రునికి ధైర్యం చెప్పారు. అంబులెన్స్‌కు సమాచారం అందించి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సకాలంలో స్పందించి బాధితున్ని కాపాడిన బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి సమయస్ఫూర్తిని గ్రామస్థులు అభినందించారు. అర్ధరాత్రి సమయంలో దేవుడిలా వచ్చి బంధువులకు, అంబులెన్స్‌కు సమాచారం అందించినందున ఆనంద్ బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బయ్యారం ఉక్కుతో యువతకు ఉపాధి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు

కురవి,డిసెంబర్12,(ప్రభాతవార్త):



బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వేను గురువారం మండలంలోని రాజోలు గ్రామంలో మలేడి కోటయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కిషన్‌రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను పక్కదోవ పట్టించే విధంగా ఉందన్నారు. రాష్ట్ర విభజనచట్టంలో బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు ఉందని దాన్ని ఏర్పాటు చేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాల్లో అధ్యయన బృందాల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాశం వెంకన్న, రాయల మనోహర్, మల్సూర్, కృష్ణ, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్12,(ప్రభాతవార్త):



సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా 7వ రోజు గురువారం మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామి మేరకు ఎస్.ఎస్.ఎ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఇచ్చిన హామిని అమలు చేయనందున రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడిందని ఇలాగే ఉంటే ఇది ప్రజా ఉద్యమంగా మారే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఎస్ఎస్ఎ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబివి స్పెషల్ ఆఫీసర్లు, బోధన సిబ్బంది, ఎమ్మార్సి సిబ్బంది, సిఆర్‌సి సిబ్బంది స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత టాలెంట్ టెస్ట్‌లో యం.జె.పి విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్12,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లాస్థాయిలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్‌లో పట్టణంలోని యం.జె.పి గుమ్ముడూర్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన పదొవ తరగతి విద్యార్థులు కె.సాయి చరణ్, బి.విజయ్‌లు ప్రథమ, ద్వితీయ స్థాయిలో నిలిచారని ప్రిన్సిపల్ తెలిపారు. వారు రాష్ట్రస్థాయికి ఎంపికైనందున ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వం ఇచ్చే బోనస్ వెంటనే చెల్లించాలి

కురవి,డిసెంబర్12,(ప్రభాతవార్త):



రైతులు పండించే సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం అందించే బోనస్‌ను వెంటనే చెల్లించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి ఇచ్చే ధరతో పాటు బోనస్‌ను కూడా ఒకేసారి చెల్లించాలని అన్నారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. వర్షసూచన ఉన్నందున రైతులకు టార్పలిన్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, సైదులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకై గిరిజన సంఘం ఇంటింటి బాట

కురవి,డిసెంబర్12,(ప్రభాతవార్త):



ప్రజా సమస్యల అధ్యయనం కోసం గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టినట్లు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సరైన రోడ్లు, డ్రైనేజీ, విద్యుద్ దీపాలు, కొన్ని తండాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ లేకపోవడం తదితర సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెన్షన్‌లు రాక వితంతువులు, వికలాంగులు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయడంలో విఫలమవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ దేవానాయక్, బాలునాయక్, నవీన్‌నాయక్, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ ల్యాబ్‌టెక్నీషియన్ మెరిట్ జాబిత విడుదల

మహబూబాబాద్,డిసెంబర్12,(ప్రభాతవార్త): జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కింద కాంట్రాక్ట్ ప్రతిపాదికన జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు బ్లడ్ బ్యాంకులో ఖాళీగా ఉన్న ఒక ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు సంబంధించి మెరిట్ జాబితాను ఈ నెల 13న అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చడం జరుగుతుందని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాపై అభ్యంతరాలుంటే ఈ నెల 16వరకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని కలసిన చెరుకుపల్లి నరేందర్

బయ్యారం,డిసెంబర్12,(ప్రభాతవార్త):



బయ్యారం మండలానికి చెందిన నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యుడు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కామేపల్లి మండల అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి, కామేపల్లి సొసైటి వైస్‌చైర్మన్ రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యమ్మయ్య, నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డ వేణు, దేవళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీమంత్రి పరామర్శ

దేవరుప్పుల, డిసెంబరు12 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలం రాంబోజి గూడెం గ్రామం, ఎర్ర కుంట తండకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ధరావత్ రాజ్యమ్మ మరణించగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జీసిసి మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బస్వ మల్లేశ్ గౌడ్, ఏల సుందర్, కొడకండ్ల మాజీ ఎంపీపీ ధరవత్ జ్యోతి రవీంద్ర గాంధీ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ బానోత్ రాజన్న నాయక్, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుములతో శబరిమల యాత్ర

నర్సింపేట, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)

శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాయలం నర్సంపేట యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఇరుముళ్లు మొదలుకాగా ప్రతిమాలధర భక్తులకు ఇరుముడి కట్టుకొనే సందర్భంగా పాల్గొనడం జరిగింది. ఇది కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ నుండి, ఇతర ప్రాంతాల నుండి 1150 స్వాములు మాలధరించగా 82 సాములు ఇరుముడి కట్టుకోగా ప్రతి మాలధర స్వాములకు శబరిమలకై వెళ్ళు స్వాములు పెద్ద పాదం చిన్న పాదం చేసి వారు ప్రయాణం మొదలుకొనగా జాగ్రత్తగా వెళ్లాలని గురుస్వాములు పూర్తి బాధ్యత వహించాలని గురుస్వాములకు ప్రతిమాలదర స్వాములకు సహకరించాలని కోరారు. శబరిమలై యందు ప్రతి చోటా అన్ని విధాలుగా సులభంగా సౌకర్యాలు కల్పించాలని అన్నారు.



# లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలి

<u>నెల్లికుదురు,డిసెంబర్ 12, ప్రభాతవార్త</u>

మండలంలోని రామన్నగూడెం లబ్దిదారులకు ఇండ్లస్థలాల భూ పంపిణీ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలిసి గురువారం తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గునిగంటి రాజన్న మాట్లాడుతూ...రామన్నగూడెం గ్రామంలో 1998లో అప్పటి ప్రభుత్వ హాయాంలో పేదల ఇండ్లకోసం ఇంటి స్థలాలను కొనుగోలు చేసి 60 మంది లబ్దిదారులకు పట్టాలను ఇచ్చిందన్నారు. కానీ రెవిన్యు అధికారులు మాత్రం ఇండ్లపట్టాలను కేవలం



కాగితాలకే పరిమితం చేశారు, భూ పంపిణీ చేయలేదన్నారు. ప్రస్తుతం లబ్దిదారులకు కేటాయించిన ఇండ్ల స్థలాల భూమిని ప్రవేట్ వ్యక్తులు ఆక్రమించినా రెవిన్యు అధికారులు చూడనట్లు గా వ్యవహారిస్తున్నారని, ఇప్పటికైన అధికారులకు స్పందించి భూ అక్రమణ చేసిన వ్యక్తిని తొలగించి లబ్దిదారులకే సంబందిత భూ పంపిణీ చేసి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, నాయకులు బాబుగౌడ్, లబ్దిదారులు నరసయ్య, మైస రాములు, బండి సోమయ్య, సైదమ్మ, జయమ్మ, ప్రభాకర్, పద్మ, వెంకటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

### మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శా

<u>ఇనుగుర్తి,డిసెంబర్ 12,ప్రభాతవార్త</u>



మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో ఇటీవల ఆకారణంగా మృతిచెందిన రాయిలి సుజాత, శాల్వా లింగయ్య, రాములు తల్లి శాల్వ లచ్చుమ్మ మృతుల చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పూలమాలలు వేసి నివాళ్ళుర్పించి, కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు నామాల మహేష్, పిఎసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న, రాయిలి శేఖర్, రాయిలి ఉప్పలయ్య, పల్ల రాము, రాయిలి గంగాధర్, కట్ల అనీల్, కాలేరు రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ఓయూ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

<u>నెల్లికుదురు,డిసెంబర్ 12, ప్రభాతవార్త</u>



ఈనెల 18న ఓయూలో నిర్వహించే కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని మండలవాసి, రాష్ట్ర కిసాన్‌సెల్ కోఆర్డీనేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓయూలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రేస్ ప్రభుత్వం..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనపై గురువారం వ్యాస రచన పోటీ పరీక్ష నిర్వహించగా ఓయూ యుద్దనౌక డా. వరంగల్ రవి, నిరుద్యోగ జెఏసి చైర్మెన్ కోటూరి మానవతరాయ్, ఓయూ నిరుద్యోగ జెఏసి నేతలు రెడ్డి, శ్రీను, భోనాల నగేష్, భీమ్‌రావ్ నాయక్, బైరు నాగరాజ్‌గౌడ్‌తోపాటు తాము పర్యవేక్షించామని, ఈ పోటీ పరీక్షకు విశేష సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారన్నారు. అనంతరం విజేతలైన మొదటి బహుమతికి రూ.10వేలు, 2వ బహుమతి రూ.5వేలు, 3వ బహుమతి రూ.3వేలను ఈనెల 18న ఓయూలో నిర్వహించే కార్యక్రమంలో బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

### డాక్టర్ రమ్యకు ఆర్యవైశ్య సంఘం సన్మానం

<u>నెల్లికుదురు,డిసెంబర్ 12, ప్రభాతవార్త</u>



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల నూతన 2వ ప్రభుత్వ డాక్టర్‌గా డిసెంబర్ 3న విదుల్లో చేరిన ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఉల్లి వెంకన్న, శోభ దంపతుల కుమార్తె డా. ఉల్లి రమ్యకు మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గురువారం స్థానిక అస్పత్రిలో శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. నెల్లికుదురు మాజీ ఎంపిటీసి దంపతులు వెన్నాకుల వాణిశ్రీనివాస్, వెన్నాకుల సరితఉపేందర్ దంపతులు, బచ్చు నాగేశ్వర్, బచ్చు శంకర్, వెన్నాకుల మహేష్, చిదిరాల క్రిష్టమూర్తి, శ్రీనివాస్, అన్వేష్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కబడ్డీలో కోమటిపల్లి టీం జిల్లాస్థాయికి ఎంపిక

<u>ఇనుగుర్తి,డిసెంబర్ 12, ప్రభాతవార్త</u>



గ్రామీణ సిఎం కప్ 2024లో బాగంగా మండల స్థాయిలో జరిగిన కబడ్డీ జట్టు ఎంపికలో మండలంలోని కోమటిపల్లి టీం జిల్లాస్థాయికి ఎంపికైనట్టు పిడి మధూకర్ తెలిపారు. ఇట్టి క్రీడాకారులను మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డి, ఎంపిడిఓ క్రాంతి, అంబటి మహేందర్‌రెడ్డి, కాంగ్రేస్ గ్రామపార్టీ అధ్యక్షులు రావుల మల్లేషం క్రీడా విద్యార్థులను అభినందించారు.

### సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

<u>చిన్నగూడూరు,డిసెంబర్12,ప్రభాతవార్త:</u>



మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో భాగంగా గురువారం గ్రామంలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫి కానివారు ఇంకా చాలామంది రైతులు ఉన్నారని గ్రామాల్లో పెన్షన్‌లు, రాక, రేషన్‌కార్డులు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఎస్సిలకు ఆరులక్షలు, బిసిలకు ఐదు లక్షలు గృహనిర్మాణం చేయడానికి సరిపోవని ప్రజలు అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, సుధాకర్, లింగన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందచేసిన కోడూరు శివకుమార్

<u>బచ్చన్నపేట, డిసెంబరు12 ప్రభాతవార్త :</u>

మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన మహేసుని (బీడీల)మల్లేశం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అంతక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయంను కోడూరు శివకుమార్ గౌడ్ అందచేశారు. రెక్కడితె గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు గాను కుటుంబ సభ్యులతో పాటు పద్మశాలి సంఘం సభ్యులందరూ శివకుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చుంచు నాందేవ్, కుందారం వెంకటనరసయ్య, కుందారపు సత్యనారాయణ, కుందారపు దశరథ, ఉప్పరి రఘుపతి, చెవిటి రాములు, దాసు తదితరులు పాల్గొన్నారు.

**– ఆపద్భాంధవుడు జంగిటి విద్యానాథ్..:**

నిరుపేదల ఆపద్భాంధవుడు జంగిటి విద్యానాథ్ అని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నరామచర్ల గ్రామ వాస్తవ్యులు గుండా మల్లేశం అకాల మరణ వార్త తెలుసుకున్న సామాజిక సేవా కార్యకర్త జంగిటి విద్యానాథ్ బాధిత కుటుంబాన్ని సందర్శించి మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి, బాధితుల కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ, మంత్రి ఐలుమల్లయ్య, నూనెముంతల బాపుగౌడ్, మంగళంపల్లి శ్రీనివాస్, నర్సింహా చారి, చింతల కరుణాకర్, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### భార్య మరణానికి కారణమైన భర్తకు ఐదేళ్ల జైలు శిక్ష

<u>ఖానాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త</u>

2018లో మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన అమరావతి రజిత భర్త వేదింపులు తట్టుకోలేక ఆమె మృతికి కారణమైన భర్త కృష్ణకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు వేల జరిమాన విధిస్తూ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రేమలతరెడ్డి గురువారం తీర్పును చెప్పారు. కేసు చేదించిన ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ సాయిరమణ, ఎస్ఐ రఘుపతి, కోర్టు కానిస్టేబుల్ మహేష్‌లను అభినందించారు.

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

<u>నెల్లికుదురు( దంతాలపల్లి),డిసెంబర్ 12, ప్రభాతవార్త</u>



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తమశీల్దార్ రాజేశ్వర్, ఎస్సై పిల్లల రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నిర్వహించిన సిఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ...విద్యార్థులకు అటలు మానసికోల్లాసాన్ని కల్గించడంతోపాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ క్రీడాకారులను వెలితీయడానికే ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వివేక్‌రామ్, అర్ఐ నజిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలి

<u>నెల్లికుదురు( దంతాలపల్లి),డిసెంబర్ 12, ప్రభాతవార్త</u>



మండల కేంద్రం పలు సమస్యలతో సమస్యల వలయంతో నిండిందని, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం పనిచేయాలని సిపిఎం మండల నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పరిశీలించిగా పలువురు వివిధ రకాలు సమస్యలు ఇండ్లు, ఇంటిస్థలాలు, సైడుకాలువలు శుభ్రం చేయడం లేదని, పెన్షన్లు ఇలా పలు సమస్యలను తెలిసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తక్షణమే ప్రజాసమస్యలను గుర్తించి సమస్యలను తీర్చాలని లేనియేడల ఆంధోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి గౌని మదు, నాయకులు బాల యాకన్న, గుగ్గీళ్ళ వీరభద్రం, చిత్రారెడ్డి, లక్ష్మి, రామేశ్వరం, వెంకటరమణ, ఎం వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

# భీమునిపాదం అభివృద్ధికి నిధులివ్వండి

## కేంద్ర మంత్రిని కలిసిన ఎస్టీ కమీషన్ సభ్యుడు

## రూ.13 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు

*గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాత ప్రదేశ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు, గూడూరు మండల వాసి జాటోతు హుసేన్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరంను హుసేన్‌నాయక్ కలిసి మాట్లాడారు. గత నెల 15న భీమునిపాదం ప్రాంతాన్ని హుసేన్‌నాయక్ అధికారికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను, సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాల్సిన అవసరాలను గుర్తించి భీమునిపాదం అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని చెప్పిన విషయం విదితమే. ఈ మధ్యకాలంలో అటవీశాఖ అధికారులతో భీమునిపాదం అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించిన హుసేన్‌నాయక్ భీమునిపాదం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు, స్థానిక గిరిజన యువత ఉపాధి కొరకు రూ.13 కోట్ల అంచనావ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలను కేంద్ర గిరిజనశాఖ మంత్రికి గురువారం



ఆయన అందజేసారు. అదేవిధంగా వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఇటీవల సమీక్ష నిర్వహించిన సందర్భంగా అక్కడ ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు 500 మందికి సరిపడ సామర్థ్యం కలిగిన వసతిగృహ భవన నిర్మాణం తక్షణ అవసరంగా గుర్తించిన క్రమంలో దానికి సంబంధించి నిర్మాణ వ్యయంగా రూ.20 కోట్ల మంజూరుకు కూడా హుసేన్‌నాయక్ ప్రతిపాదనలు అందజేసినట్లు ఆయన కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. హుసేన్‌నాయక్ వినతుల పట్ల గిరిజనశాఖ మంత్రి జువల్‌ఓరం సానుకూలంగా స్పందించారని, గిరిజనులకు లబ్ది చేకూర్చే ప్రణాళికలన్నింటికి కేంద్ర ప్రభుత్వం సత్వర సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారని ఆ వర్గాలు తెలిపాయి. అదేవిధంగా పిహెచ్‌డి పరిశోధక విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇచ్చేటువంటి ఉపకార వేతనాల సంఖ్యను 750 నుండి మరింత ఎక్కువ మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా మత్రిని కోరినట్లు తెలిపారు.

# గూడూరులో ముగిసిన సిఎం కప్ క్రీడలు

*గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడోత్సవాలు గూడూరులో గురువారం ముగిసాయి. ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా ఈనెల 10 నుండి సిఎం కప్ క్రీడలను స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభించగా తొలిరోజు వాలీబాల్, 11న కోకో క్రీడలు నిర్వహించి మండలస్థాయి జట్లను జిల్లాకు ఎంపిక చేసారు. అదే విధంగా చివరిరోజు గురువారం కబడ్డి, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కబడ్డీ పురుషుల విభాగంలో దామరవంచ, గూడూరు క్రీడాకారులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా మహిళల విభాగంలో గూడూరు, అయోధ్యాపురం జట్లు గెలుపొందాయి. ఈ క్రమంలో ఈ విభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచిన జట్లను జిల్లాకు ఎంపిక చేసారు. ఇదిలా ఉండగా అథ్లెటిక్స్ విభాగంలో నిర్వహించిన లాంగ్ జంప్, రన్నింగ్, షాట్‌పుట్



క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో క్రీడాకారులను ఎంపిక చేసి ఎంపిడిఓ వీరస్వామి చేతుల మీదుగా మెడల్స్ బహుకరించారు. జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడా జట్లు ఈనెల 16 నుండి జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, ఎమ్మీఓ రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు భిక్షపతి, వెంకటేశ్వర్లు, వెంకన్న, నగేష్, ప్రవీణ్, రాణి, రజిత, నిర్మల, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భాగ్యకు అభినందనల వెల్లువ

*గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

అంతర్జాతీయ పారాత్రోబాల్ పోటీల్లో భారతదేశం పక్షాన పాల్గొని బంగారు పథకం సాధించుకొచ్చిన గూడూరు శివారు గొల్లగూడెంకు చెందిన దయ్యాల భాగ్యను గురువారం పలువురు అభినందించి సత్కరించారు. ఈ క్రమంలో భాగ్య ఇంటికి వెళ్లిన రాజకీయ పార్టీల నాయకులు ఆమెను సన్మానించారు. స్థానిక అరవింద విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా భాగ్యను ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపిపి నూనావత్ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిల ఆధ్వర్యంలో దివ్యాంగ క్రీడాకారిణి భాగ్యను కలిసి ఆమెను శాలువాతో సన్మానించారు. వారి వెంట యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, పెసరి శివ, మల్లేష్, యాదగిరి, కుమారస్వామి తదితరులు ఉన్నారు. అదేవిధంగా బిఆర్‌ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో కూడా భాగ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు కటార్‌సింగ్, చీదురు



వెంకన్న, ఎండి రహీం, ఇ వెంకన్న, రమేష్, నాగరాజు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక అరవింద విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్‌తో పాటు మహిళా సేవికాసమితి ప్రధాన ప్రతినిధి పింగిలి స్వరూపరాణిల ఆధ్వర్యంలో భాగ్యను ఘనంగా సన్మానించి మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల బోధనా సిబ్బంది, సేవికాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యాలయంలో భారత్ ఉత్సవ్

*కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలోని కల్వల ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో భారత్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ మాట్లాడుతూ భారత్ ఉత్సవ్ అనేది దేశ సాంప్రదాయాలు, సాంస్కృతిక వైవిధ్యాల సమాహారమన్నారు. భారత్ ఉత్సవ్ ప్రపంచానికి భారతదేశ వైభవాన్ని పరిచయం చేస్తుందన్నారు. భారతదేశం ఈ ఉత్సవాల ద్వారా ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత కలిగి ఉండాలని కోరుతుందన్నారు. ఈ సందర్భంగా భారతదేశానికి చెందిన వివిధ భాషల కవులు 50 మంది చిత్రపటాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నరసయ్య, సోమయ్య, ప్రసాద్, వీరబాబు, శ్వేత, శ్రీదేవి, ప్రవళిక, అరుణభాయి పాల్గొన్నారు.

# టిబి రహిత గ్రామాలుగా మార్చుకోవాలి

*గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని గ్రామాలను టిబి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారి యమున కోరారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో గురువారం టిబి నిర్థారణ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ ఎవరికైనా రెండు వారాలకు పైబడి దగ్గుతో భాధపడుతున్నవారు ఉంటే స్వచ్ఛందంగా తెమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా అవసరమైన మందులు వాడి వ్యాధిని తగ్గించుకోవాలన్నారు. మట్టెవాడలో నిర్వహించిన క్యాంపులో దగ్గుతో భాధపడుతున్న 35 మందికి తెమడ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి తెలిపారు. ఈ శిబిరంలో పల్లెదవాఖాన వైద్యుడు నరేష్, హెచ్ఇఓ లోక్యా, సూపర్‌వైజర్ గణేష్, హెచ్‌ఎ సర్దార్‌బాబు, నరేందర్‌రెడ్డి, ఎల్‌టి కృష్ణ, ఎఎన్‌ఎం కవిత, పుష్పలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.






# విశ్రాంత హోమియో అధికారికి నివాళులు

*గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఆయుష్‌శాఖ అధికారి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. హోమియో వైద్యుడిగా, ప్రైవేలు ఆసుపత్రి నిర్వాహకుడిగా మండల ప్రజలకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. వైద్య వృత్తిలో ఉన్న కుమారులు త్రినాథ్, భరధ్వాజ్‌లను పరామర్శించి ధైర్య చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కన్నెబోయిన వెంకన్న, కంకటి ఉప్పలయ్య, ముక్తేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్, ఖదీర్, మల్లేష్. సమ్మక్క, యాదగిరి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గూడూరు చెందిన ఎస్‌కె నజీర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆయనను కూడా పరామర్శించారు.

# విద్యుద్ఘాతంతో పశువులు మృతి

*కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



విద్యుద్ఘాతానికి గురై బర్రె, దూడ మృతి చెందిన సంఘటన మండలంలోని కల్వల గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు ఆకుల సుధాకర్ వ్యవసాయంతో పాటు జీవనోపాధికి డైరీ ఫాం కూడా నిర్వహిస్తున్నాడు. కాగా గురువారం గేదెలను మేతకు తీసుకువెళ్లిన క్రమంలో ఓ బర్రె, దూడ కింద తెగిపడి ఉన్న విద్యుత్‌వైర్‌ను తగిలి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ సంఘటన వల్ల తనకు రూ.80వేల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు సుధాకర్ తెలిపారు.

# మృతుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన మాల సహకార సంఘం సభ్యుడు బొల్లెద్దు ధర్మయ్య ఇటీవల మృతి చెందగా ఆ సంఘ ప్రతినిధులు ఆయన కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నుండి రూ.15 వేల ఆర్థికసహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసారు. కార్యక్రమంలో మాల సహకార సంఘం ప్రతినిధులు నాగెల్లి ఆంధ్రయ్య, బొల్లెద్దు విజయ్‌చందర్, ఇస్సాకు, సామెల్, యాకయ్య, నాగేష్, సతీష్, అనిల్, వెంకన్న, ప్రియతం, సుమిత్‌నందన్ పాల్గొన్నారు.



## జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన కృష్ణవేణిని సత్కరించిన కలెక్టర్

*జనగామ టౌన్, డిసెంబరు12 ప్రభాతవార్త :*



జాతీయ స్థాయిలో పలు పోటీల్లో ఉన్నత ప్రతిభను కనబరిచిన కృష్ణవేణిని అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు తగిన మెలకువలు నేర్పి ఈ నెలలో 5, 6, 7 తేదీల్లో కాంబోడియాలో జరిగిన అంతర్జాతీయ పోటీలలో తనదైన శైలిలో ప్రతిభ కనబరిచి మన భారతదేశానికి స్వర్ణ పథకం సాధించిన ఆమెను గురువారం జిల్లా కలెక్టర్



షేక్ రిజ్వాన్ బాషా శాలువాతో సన్మానించారు. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన మాచర్ల కృష్ణవేణి పుట్టుకతోనే దివ్యాంగురాలు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు అదాలత్ లోని (హన్మకొండ) దివ్యాంగుల బాలికల వసతి గృహంలో ఉంటూ పక్కనే ఉన్న ప్రభుత్వ సుబేదార్ హైస్కూల్లో విద్యను అభ్యసించింది. చిన్నప్పటి నుండి చదువులో, ఆటలలో రాణిస్తూ ఉన్నత చదువుల మీద మక్కువతో ఎంబీఎ, ఎంఫిల్ పూర్తిచేసి ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీలో కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్లో పీహెచ్‌డీ చదువుతుంది. కృష్ణవేణిలో ఉన్న ప్రతిభను గుర్తించిన సింగారపు బాబు పీసీఐ మెంబర్ పారా త్రోబాల్ లో 2021 నుండి శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈసందర్భంగా జాతీయస్థాయిలో ప్రతిభను చూపడంపట్ల కలెక్టర్ సన్మానించడంతోపాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని శ్రీమతి ఫ్లోరెన్స్, జిల్లా క్రీడల విభాగం అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

*మహబూబాబాద్,డిసెంబర్12,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈ నెల 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ సూచించారు. గురువారం వారు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గం అన్నారు. రాజీ పడదగిన కేసుల్లో క్రిమినల్, సివిల్ కేసులు, ఆస్తివిభజనకేసులు, కుటుంబ పరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబందించిన కేసులు, బ్యాంకు రికవరి, విద్యుత్ చౌర్యం, చెక్‌బౌన్స్ తదితర కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉంటుందన్నారు. చిన్నచిన్న కేసులతో కక్ష్యలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్స్, ఇతర పోలీస్ సిబ్బంది రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాజీ పడాలనుకునే వారు పోలీస్ అధికారులను సంప్రదిస్తే లోక్ అదాలత్ ద్వారా సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

# తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు దత్తాత్రేయ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు దంపతులు

*కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్త నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శైలజ రామయ్య దంపతులు గురువారం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, పండ్లరసాలతో అర్చకుల వేదమంత్రాలు మధ్య అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూలవిరాట్ కు విశేష ఉపచార పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి దత్త హోమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రి దంపతులకు తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దేవాలయానికి విచ్చేసి దత్తుని సేవలో తరించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై చూపాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన డైట్ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలా నిర్వహించాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



ఈ నెల 14వ తేదీన అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయం నుండి 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమం ప్రారంబించనున్నందున వసతి గృహల సంక్షేమ అధికారులు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 61 పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. విద్యార్థులకు వచ్చిన అతిధులకు బగారా రైస్, చికెన్, మిల్ మేకర్, సాంబార్, పెరుగు వంటి ప్రత్యేక వంటకాలతో తయారు చేసిన భోజనం వడ్డించాలని ఆయన స్పష్టం చేశారు. వంట శాలలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని ఆదేశించారు. శాసన సభ్యులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు తదితర ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. క్వాలిటీ, క్వాన్టిటి పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, శైలజ, పోశంతో పాటు అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ, ప్రత్యేక పాఠశాలల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాస్మోటిక్ చార్జీల పెంపును పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,డిసెంబర్12,ప్రభాతవార్త:*



జిల్లాలోని సంక్షేమ గృహాలు, పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14న జిల్లాలోని 125విద్యా సంస్థల్లో పండుగ వాతావరణంలో నిర్వహించాలని అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలసి భోజనం చేస్తారని అందుకు అనుగుణంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించుటకు కృషిచేస్తుందన్నారు. అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్‌కు ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థితిగతులను తెలుసుకుంటూ అందిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్‌టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లాపరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సైదానాయక్, సిపిఓ సుబ్బారావు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్ అన్ని మండలాలకు చెందిన ప్రిన్సిపల్స్, వార్డెన్‌లు, ఎంపిఓలు, ఎంఈవోలు పాల్గొన్నారు.